VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA
AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hydersbad-20. INDIA
:91(40) 27628104, 27674007
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com

ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 365, పేజీలు - 08

సోమవారం, ఎప్రిల్ 22, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



కాంగ్రెస్‌ది అంతా ప్రచార ఆర్భాటమేనా.?

ఆకర్ష్ ఫెయిలయిందా.?

జహైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ హైప్ ఇచ్చిన ఎమ్మెల్యేల చేరికల అంశం క్రమంగా బెదిరింపుల జాబితాలోకి చేరుతోంది. పార్లమెంట్ ఎన్నికలకంటే ముందే ఎమ్మెల్యేలను పెద్ద ఎత్తున చేర్చుకుంటామని బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటామని ప్రకటనలు చేశారు. కానీ ఇప్పుడు ప్రత్యేకమైన కారణాలతో చేరిన ముగ్గురు ఎమ్మెల్యేలు తప్ప మిగిలిన వారు వెనుకడుగు వేస్తున్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా చివరి క్షణంలో ఆగిపోయారు. తన మనవరాలితో తన తాత కాంగ్రెస్ పార్టీలో చేరడం లేదన్న ప్రకటన చేయించారు.

ప్రభుత్వాన్ని కూల్చేస్తామన్న హెచ్చరికలతో ఆకర్ష్ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రభుత్వాన్ని కూల్చేస్తామన్న హెచ్చరికలు క్రమంగా పెరుగుతూండటంతో రేవంత్ రెడ్డి ముందు జాగ్రత్త పడుతున్నారు. మొదట్లో ఆయన ఎమ్మెల్యేలను చేర్చుకోవాలని అనుకోలేదు. కానీ ప్రభుత్వ మనుగడపై పదే పదే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వ్యాఖ్యలు చేస్తూండటంతో ఆయన ఎమ్మెల్యేలను ఆకర్షించాలని నిర్ణయించుకున్నారు. చాలామంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని సంకేతం ఇవ్వడానికి ముందస్తుగా మర్యాదపూర్వక భేటీలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీతో పాటిక మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న అభిప్రాయాన్ని కల్పించేందుకు ప్రయత్నించారు. బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోయే నేతలు పెరిగిపోతూండటంతో బీఆర్ఎస్ఎల్పీ విలీనం భాయమనుకున్నారు. కానీ రాను రాను పరిస్థితి నెమ్మదించింది. లోక్ సభ టిక్కెట్లు ఆఫర్ చేసిన వారు మాత్రమే పార్టీలో చేరారు. మిగిలిన వారు ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

అంతన్నారు ఇంతన్నారు కానీ చేరింది ముగ్గురు ఎమ్మెల్యేలే

బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటామని ఇరవై ఐదు మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారని చేస్తున్న ప్రచారం అంతా డొల్లగా తేలుతోంది. ముందుకు వచ్చిన ఒక్కో ఎమ్మెల్యేకు కండువా కప్పుతున్నారు కానీ అందర్నీ ఒకే సారి చేర్చుకుని షాకివ్వాలని అనుకోవడం లేదు. ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ఎల్పీ విలీనం పూర్తి చేసి కేసీఆర్ నైతిక స్థైర్యం దెబ్బతీయాలని అనుకున్నారన్న ప్రచారం జరిగింది. కానీ అక్కడొక ఎమ్మెల్యే ఇక్కడొక ఎమ్మెల్యే తప్ప అందరూ కలసి కట్టుగా వచ్చి చేరే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పటికే ముగ్గురు మాత్రమే

6లో

నా భర్తను జైల్లోనే చంపాలనుకుంటున్నారు

- బీజేపీపై కేజ్రీవాల్ భార్య సునీత సంచలనం

రాంచీ (ప్రశ్న న్యూస్) తన భర్త అరవింద్ కేజ్రీవాల్ ను తీహార్ జైల్లోనే చంపాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కోరుకుంటోందని సునీత కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఆయనకు ఇచ్చే ప్రతి ఆహారాన్ని జైలు అధికారులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. 'ఇండియా' కూటమి ఆధ్వర్యంలో రాంచీలో నిర్వహించిన బహిరంగ సభలో కేంద్రంపై తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా విపక్షాల కూటమి పోరాడుతోందన్నారు. తన భర్త అరవింద్ కేజ్రీవాల్ ను చంపాలని అనుకుంటున్నారని సునీత ఆరోపించారు. ఆయనకిచ్చే ఆహారాన్ని పర్యవేక్షించేందుకు కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు. మధుమేహంతో బాధపడుతున్న కేజ్రీవాల్ 12 ఏళ్లుగా ఇన్సులిన్ తీసుకుంటున్నారని కానీ, ఆయనకు జైల్లో మాత్రం ఇన్సులిన్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఆయనకు 50 యూనిట్ల ఇన్సులిన్ అవసరమని చెప్పారు.ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్

6లో

బీఆర్ఎస్‌కు ఒక్క సీటు ఇచ్చినా.. అది మోదీ ఖాతానే

- భువనగిరిలో లో రేవంత్ రెడ్డి రోడ్ షో
- సీఎం అయ్యే అన్ని అర్హతలు కోమటిరెడ్డికి ఉన్నాయి
- ప్రపంచం తలకిందులైన రుణమాఫీ ఆపానని స్పష్టం

భువనగిరి (ప్రశ్న న్యూస్) యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా రుణమాఫీ ఆపానని, ప్రపంచం తలకిందులైన ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేస్తారు, భువనగిరిలో నిర్వహించిన రోడ్ షోలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ

6లో

కీలక నేతలకు జగన్ పిలుపు

మేనిఫెస్టోలో కీలక హామీలు.?

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో ఎన్నికల యుద్ధం కీలక దశకు చేరింది. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. టీడీపీలో పోటీలో ఉన్న అభ్యర్థుల మార్పులు ప్రకటించారు. మేనిఫెస్టో పైన మూడు పార్టీల టీడీపీ కూటమి కసరత్తు చేస్తోంది. బస్సు యాత్రలో ఉన్న ముఖ్యమంత్రి జగన్ మేనిఫెస్టో సిద్ధం చేసారు. పార్టీ ముఖ్యులకు జగన్ నుంచి పిలుపు వచ్చింది. మేనిఫెస్టో అంశాల పై వారితో చర్చించిన తరువాత జగన్ తుది నిర్ణయం తీసుకోన్నారు. మేనిఫెస్టో ప్రకటనకు ముహూర్తం ఖరారు చేసారు.

సీనియర్లకు పిలుపు

పార్టీ సీనియర్ నేతలను నేడు తన యాత్ర బస వద్దకు రావాలని జగన్ సూచించారు. ఈ నెల 24న శ్రీకాకుళంలో జగన్ బస్సు యాత్ర ముగియనుంది. 25వ తేదీన పులివెందులలో జగన్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. అక్కడ జరిగే బహిరంగ సభ ద్వారా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇక, ప్రతీ రోజు మూడు నుంచి నాలుగు సభల్లో పాల్గొనేలా జగన్ షెడ్యూల్ సిద్ధం అవుతోంది. మే 9వ తేదీ వరకు దాదాపు 100 సభల్లో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇక కీలకమైన ఎన్నికల మేనిఫెస్టో పైన జగన్ తుది కసరత్తు చేస్తున్నారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చించిన తరువాత మేనిఫెస్టో హామీల పైన తుది నిర్ణయానికి రానున్నారు. ఈ నెల 26 లేదా 27 తేదీల్లో మేనిఫెస్టో ప్రకటించనున్నారు.

మేనిఫెస్టో పై నిర్ణయం

బస్సు యాత్రలో భాగంగా జగన్ వివిధ వర్గాలతో సమావేశం అయ్యారు. వారి అభిప్రాయాలను సేకరించారు. సమావేశాల్లో ఒక బాక్స్ ఏర్పాటు చేసి సూచనలు, సలహాలు స్వీకరించారు. ప్రస్తుత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే జగన్ కొన్ని మార్పులు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అమ్మఒడి పరిధి పెంపు, పెన్షన్లు రూ 3 వేల నుంచి రూ 4 వేలకు పెంచే ఛాన్స్

6లో

రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం.. సంకల్పంతో ముందుకెళ్లండి

- టీడీపీ అభ్యర్థులకు బీ ఫారాలు ఇచ్చిన చంద్రబాబు
- బీ ఫారం తీసుకున్న ప్రతి అభ్యర్థి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి
- అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన టీడీపీ అధినేత
- రాష్ట్రానికి ఏం చేసాడో చెప్పుకోలేకే జగన్ డ్రామాలు ఆడుతున్నాడని విమర్శలు
- పెన్షన్ కుట్రలు, గులకరాయి డ్రామాలను ప్రజలు ఛీ కొట్టారని వెల్లడి

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి ఏం చేసాడో చెప్పుకోలేకే డ్రామాలకు తెరతీస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. పెన్షన్ల విషయంలో జగన్ చేసిన కుట్రలు, ఆడిన గులకరాయి డ్రామాను ప్రజలు ఛీ కొట్టారన్నారు. ప్రజాగళానికి వస్తున్న స్పందనే జగన్ పతనాన్ని చాటిచెప్తోందన్నారు. పార్లమెంట్, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులకు చంద్రబాబు ఆదివారం ఉండవల్లిలోని తన నివాసంలో బీ ఫారాలు అందించారు.

6లో

బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ మోసం

- కరీంనగర్ అభ్యర్థి లేరంటున్న బండి సంజయ్

కరీంనగర్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను మోసం చేస్తోందని మండిపడ్డారు కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్. సిరిసిల్లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గానికి ఐదేళ్లలో రూ. 12 వేల కోట్ల నిధులు తెచ్చినట్లు బండి సంజయ్ తెలిపారు. కరోనా సమయంలో బీజేపీ నాయకులు ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు బండి సంజయ్. ఇలా సేవలు చేస్తూ 8మంది కార్యకర్తలు మరణించారని చెప్పారు. కానీ, అప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్నేతలు కనీసం బయటకు రాలేదని విమర్శించారు. బీఆర్ఎస్లాగే కాంగ్రెస్ప్రభుత్వం కూడా రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. కరీంనగర్‌లో పోటీ చేసేందుకు కాంగ్రెస్‌కు అభ్యర్థులు కూడా కరువయ్యారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్, రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు పంట నష్టానికి పరిహారం ఇవ్వాలని పోరాటం చేసింది తామే అని బండి సంజయ్

6లో

బాబూ సజ్జలా.. నా సంగతి నీకు తెలియదు

- నరసాపురంలో పవన్ కల్యాణ్ ఫైర్

- పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో వారాహి విజయభేరి సభ
- ఈ మధ్యన జగన్ ఎక్కువ మాట్లాడుతున్నాడన్న పవన్
- జగన్ పేపర్లు లీక్ చేసుకునేటప్పుడు తాను చేగువేరా గురించి చదివానని వెల్లడి
- సజ్జలా, మీకు దబ్బు, అధికారం ఎక్కువైపోయాయి అంటూ పవర్ ఫుల్ స్పీచ్

ప.గోదావరి (ప్రశ్న న్యూస్) జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పశ్చిమ గోదావరి జిల్లాలో కూటమి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారానికి విచ్చేశారు. నరసాపురంలో వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ సీఎం జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ ఈ మధ్యన సభల్లో ఎక్కువ మాట్లాడుతున్నాడని అన్నారు. జగన్ కు ఒకటే చెబుతున్నా జగన్ నువ్వు శివశివానీ స్కూల్లో టెన్త్, ఇంటర్ పేపర్లు లీక్ చేస్తున్న సమయంలో నేను చేగువేరా గురించి చదువుతున్నా, నోవమ్ చోమ్ స్కీ వంటి పెద్దవాళ్ల గురించి చదువుతున్నా అని వ్యాఖ్యానించారు. నా దగ్గర నీ చిల్లర వ్యవహారాలు ఆపేసెయ్, మీరు నన్ను బూతులు తిట్టినా, నన్ను నానా అన్నా నేను పట్టించుకోను, నేను చాలా తెగించినవాడ్ని నా తెగింపు ఎంతో జగన్ కు తెలియదు నువ్వు ఎంత అనుకుంటే అందుకు పదింతలు ఎక్కువే ఉంటుందని పవన్ కల్యాణ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అన్నీ ఆలోచించిన తర్వాతే రాజకీయాల్లోకి వచ్చానని, తనకు భయాలేమీ లేవని అన్నారు. తాను ఒక సమస్యపై వేలెత్తి చూపించానంటే, ఆ సమస్య పరిష్కారం అయ్యేవరకు వేలెత్తి చూపిస్తూనే ఉంటానని అన్నారు. తాను రాజ్యాంగాన్ని సంపూర్ణంగా నమ్మానని, రాజ్యాంగాన్ని పూర్తిగా నమ్మినవాడు రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో జనసేన పార్టీ చేసి చూపిస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం

6లో

జాన్సన్ బేబీ పౌడర్‌లో కేన్సర్ కారకాలు

- జాన్సన్ బేబీ పౌడర్‌లో కేన్సర్ కారకాలున్నట్టు నిర్ధారణ
- అమెరికాలోని కోర్టుల్లో వేలాదిగా వ్యాజ్యాలు దాఖలు
- ఇల్లినాయిస్ మహిళకు అనుకూలంగా కోర్టు తీర్పు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రముఖ సంస్థ జాన్సన్ అండ్ జాన్సన్‌కి అమెరికా కోర్టు షాకిచ్చింది. ఓ మహిళ కుటుంబానికి 45 మిలియన్ డాలర్లు (రూ.375 కోట్లు) పరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. జాన్సన్ అండ్ జాన్సన్ బేబీ పౌడర్ కారణంగా కేన్సర్ సోకుతుందని ఆరోపిస్తూ ఇల్లినాయిస్‌కు చెందిన థెరిసా గ్రేసియా అనే మహిళ కోర్టులో కేసు వేశారు. దాదాపు పదేళ్ల సుదీర్ఘ న్యాయ పోరాటం

6లో

ఇక.. నో వాటర్ ప్రాబ్లెమ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఓవైపు ఎండలు దంచికొడుతుంటే మరోవైపు నీటి కొరత ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. భూగర్భ జలాలు అడుగంటుతుండటంతో చాలా చోట్ల నీటి ఎద్దడి ఏర్పడింది. ముఖ్యంగా హైదరాబాద్ వాసులను నీటి కష్టాలు తీవ్ర స్థాయిలో ఇబ్బంది పెడుతున్నాయి. నగరంలో చాలా మంది నీళ్ల లేక ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు.

6లో

అక్రమాల చిట్టా విప్పుతాం

- ఎన్నికల తర్వాత హరీష్ రావు జైలుకే

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావుపై మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు ఫైర్ అయ్యారు. హరీష్ రావు సహా మరికొందరు బీఆర్ఎస్ నేతలు తాము ఇంకా అధికారంలోనే ఉన్నామన్న భ్రమలో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారంటూ సెటైర్లు వేశారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు చేసిన అక్రమాల చిట్టా విప్పుతామన్నారు. మల్లన్న సాగర్ కుంభకోణంలో బినామీల పేర్లతో పాస్ బుక్ లు సృష్టించి మాజీ మంత్రి హరీష్ రావు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. తూముకుంట మున్సిపల్ పరిధిలోని అంతాయిపల్లి గ్రామంలో జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభా స్థలాన్ని స్థానిక మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వజ్రెష్ యాదవ్ తో కలిసి మైనంపల్లి హన్మంతరావు ఆదివారం పరిశీలించారు. అనంతరం మైనంపల్లి మీడియాతో మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ గెలవకపోవడం బాధగా ఉందన్నారు. మంచి చేస్తారని నమ్మి ప్రజలు బీఆర్ఎస్ కు ఓటువేసి మోసపోయారని చెప్పారు.

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజల్లోకి రావడం లేదు

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో తిరగడమే మనేశారని విమర్శించారు. మల్కాజ్ గిరి ఎంపీగా పోటీ చేస్తున్న ఒక మహిళను ఢిల్లీకి పంపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి పూర్తి బాధ్యత తానే తీసుకుంటా అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపించుకుంటే అభివృద్ధి చేసి చూపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని గుర్తుచేశారు. దళిత బంధు పథకం అందరికి ఇస్తామని చెప్పి, బీఆర్ఎస్ మనుషులకే డబ్బులు ఇచ్చి అందరికీ ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఊరుకు ఒక్క దళిత బంధు కూడా ఇవ్వలేదని చెప్పారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన తరువాత టీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తానని చెప్పి మాజీ సీఎం కేసీఆర్ మోసం చేశారని మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు.

- సీఎం రేవంత్‌ను గతంలో ఇబ్బంది పెట్టింది బీఆర్ఎస్

టీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఇబ్బంది పెట్టారన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 24 మంది టచ్ లో ఉన్నారని బీఆర్ఎస్ నేతలు దొంగ మాటలు చెపుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు విషయం ఏంటంటే లోక్ సభ ఎన్నికల తరువాత ఖాళీ అయ్యేది బీఆర్ఎస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. అన్ని మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఈ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు గెలువబోతున్నమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత నక్క ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బలేశ్, తుముకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్.సీ.ఏ క్రికెట్ క్యాంప్ కి సెంటినరీ కాలనీ విద్యార్థులు

మంథని (ప్రశ్న న్యూస్) సెంటినరీ కాలనీ కి చెందిన పలు పాఠశాలల విద్యార్థులు క్రికెట్ క్యాంప్ కి ఆదివారం తరలి వెళ్ళారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్.సి.ఏ) ఆధ్వర్యం లో ప్రతి జిల్లా లో ఒక సమ్మర్ క్రికెట్ క్యాంప్ ఏర్పాటు చేశారు. దీని లో భాగంగా పెద్దపల్లి జిల్లా కి చెందిన క్యాంప్ ని గోదావరిఖని జీఎం కాలనీ గ్రౌండ్ లో ఏర్పాటు చేశారు. హెచ్.సి.ఏ అధ్యక్షులు అర్షనపల్లి జగన్ మోహన్ రావు, కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగమరావు , ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, ఆధ్వర్యం లో కోచ్ కిరణ్ కుమార్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. సెంటినరీ కాలనీ కి చెందిన పల్లె సాక్షిత్ రావు, వరుణ్, హర్ష వర్ధన్, విన్ను, శశాంక్, అర్జున్ రాజ్,జాగృత్, లక్ష్మిరాజ్, సాత్విక్, ఆవేజ్ బేగ్ ఈ క్యాంప్ లో శిక్షణ కి వెళ్ళారు. మే 20 వ తేదీ వరకు క్యాంప్ ను గోదావరి ఖని లో నిర్వహిస్తారు.

చంద్రబాబుతో పాటు పవన్ కల్యాణ్‌కూ రాజకీయ సమాధి తప్పదు : సజ్జల

అమరావతి : ఏపీలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు రాజకీయ సమాధి తప్పదని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు, వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు బాటలో నడుస్తున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కూడా ఎన్నికలతో రాజకీయ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు. పెనమలూరులో సజ్జల ఆదివారం మీడియాతో మాట్లాడారు.పవన్ ఎందుకు రాజకీయాల్లోకి అడుగు పెట్టారో ఆయనకే తెలియదని విమర్శించారు. పార్టీ నాయకుడిగా తన ఆలోచనల్లో ఎన్నడూ స్పష్టత లేదని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఎదగలనుకునే నాయకుడికి స్పష్టమైన ఆలోచనలు ఉండాలని సూచించారు. చంద్రబాబు ఏది చెబితే అదే పవన్‌కల్యాణ్ చేస్తున్నాడని ఆరోపించారు. చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారాడని దుయ్యబట్టారు. ఎన్నికల్లో జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనలేక చంద్రబాబు కూటమిగా వస్తున్నాడని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికే వైసీపీని గెలిపించాలని నిర్ణయానికి వచ్చారని వెల్లడించారు. వైసీపీ చేపట్టిన చేపట్టిన సిద్ధం, మేమంతా సిద్ధం జగన్ కార్యక్రమాలు అన్ని చోట్ల విజయవంతమయ్యాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో స్పష్టత ఉందని జగన్ ఒక వైపు, కూటమిసభ్యులంతా ఒకవైపు ఉన్నా ప్రజలు జగన్ వైపే ఉన్నారని వివరించారు.

ఒంటిమిట్టలో వైభవంగా కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

ఒంటిమిట్ట : కడపలోని ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఐదో రోజు ఆదివారం స్వామివారు మోహినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారిని కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.అర్చకులు మాట్లాడుతూ భాగవతం ప్రకారం దేవతలు, రాక్షసులు అమృతం కోసం క్షీరసాగరంలో కోరుకున్న అమృతం లభిస్తుందని తెలిపారు. దానిని పంచుకోవడంలో ఇద్దరి మధ్య కలహం ఏర్పడిందని, ఆ కలహాన్ని నివారించి, దేవతలకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని వివరించారు.

శ్రీ సీతారాముల కల్యాణానికి కోటి తలంబ్రాలు సమర్పణ

ఒంటిమిట్టలో సోమవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం గోటితో ఒలిచిన కోటి తలంబ్రాల (%ఖుశ్రీఖఎఎతీఖం%) ను ఆదివారం సమర్పించారు. మొత్తంతలంబ్రాలను ఆలయం వద్ద డిప్యూటీ ఈవో నటేష్ బాబు, అర్చకులు శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు.

యుద్ధానికి సిద్ధమైన ఆటో డ్రైవర్లు

మంథని(ప్రశ్న న్యూస్)ఆటో సమస్యల సాధనకై ఈ నెల 24న ఎమ్మార్వో కు వినతి పత్రం, 26న కలెక్టర్ కు వినతి పత్రం, 28న శాసనసభ్యులకు వినతి పత్రం కార్యక్రమాలను విజయవంతం చేయాలని, కమాన్ పూర్ మండలం,రామగిరి మండలం, మంథని మండలంలోని ఆటో డ్రైవర్లను, యూనియన్ నాయకులను కలిసి మాట్లాడడం జరిగినది. అలాగే ఆటో బతుకులు 100 ఎపిసోడ్ల సీరియల్ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆటో యూనియన్ల %జీూజ% రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు మరియు ఆటో బతుకులు సీరియల్ టీం సభ్యులు హాజరై మాట్లాడారు. ఈ నెల 30వ తేదీ నుండి జరుగు 17 పార్లమెంట్ స్థాయి సదస్సులను విజయవంతం చేయాలని, మే 9న మహబూబాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మట్ట నరసయ్య, యాసిన్, రమేష్, పాలపుల్ల ప్రసాద్, దాసరి నవీన్, కట్ల సతీష్, తుంగల రాజు, తోటపల్లి సంతోష్, తుంగల శ్రీనివాస్, బుడిది విష్ణు, సలీం, ఖదీర్, బుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ ఆలయ హుండీ చోరీ

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ ప్రధాన రహదారి పెద్ద చెరువు ఎదురుగా ఉన్న శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో ఉన్న మూడు హుండీలు చోరీ కి గురి అయినట్టు ఆలయ చైర్మన్ బండారు వెంకట్ రావు తెలిపారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి హుండీ డబ్బులను లెక్కిస్తామని దాదాపుగా 60 నుంచి 70 వేల రూపాయలు హుండీలో నుంచి డబ్బులు లెక్కిస్తామని, భక్తులు కానుకలు, హుండీ లో సమర్పించుకుంటారని, మంగళవారం నుండి కట్టమైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తుండగా, ఈ సంఘటన జరగడంతో కమిటీ సభ్యులు దిగ్భ్రాంతికి గురి అయ్యారు.

వచ్చీరాని వైద్యం చేసి.. ఓ నిండు ప్రాణం తీసి..!

వచ్చీరాని వైద్యం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. ఓ క్లినిక్‌లో కాంపౌండర్‌గా పనిచేస్తున్న వ్యక్తి డాక్టర్ అందుబాటులో లేకపోయినా ఒక మహిళకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేశాడు. ఆపరేషన్ వికటించడంతో సదరు మహిళ ప్రాణాలు కోల్పోయింది. బీహార్ రాష్ట్రం సమస్తిపూర్ జిల్లాలోని ముస్రిఘరారీ పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.వివరాల్లోకి వెళ్తే.. ముస్రిఘరారీ పట్టణానికి చెందిన బబితా దేవి అనే 28 ఏళ్ల మహిళ.. కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స కోసం స్థానికంగా ఉన్న అనిషా హెల్త్‌కేర్ క్లినిక్‌కు వచ్చింది. దాంతో వైద్యుడు అందుబాటులో లేడని చెప్పి కాంపౌండర్ ఆపరేషన్ చేశాడు. కానీ ఆ ఆపరేషన్ వికటించి మహిళ మృతిచెందింది.దాంతో క్లినిక్ సిబ్బంది అంబులెన్స్‌ను పిలిపించి మోహన్‌పూర్‌లోని మరో ఆస్పత్రికి తరలించారు. ఏమైందని బబితాదేవి కుటుంబసభ్యులు అడిగితే.. పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మోహన్‌పూర్ ఆస్పత్రి వైద్యులు పరిశీలించి బబితాదేవి మరణించినట్లు ధృవీకరించారు.

దాంతో బబితాదేవి బంధువులు ఆమె మృతదేహాన్ని అనిషా క్లినిక్‌కు తీసుకొచ్చి ఆందోళనకు దిగారు. మోహన్‌పూర్‌కు తరలించే ముందు తాము పట్టుకుని చూస్తే బబిత దేహం చల్లగా ఉందని, ఆమె అప్పటికే చనిపోయిందని బంధువులు చెప్పారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి క్లినిక్ సిబ్బంది నాటకమాడారని అన్నారు. కాగా, బబిత బంధువులు ఆందోళనకు దిగుతుండగానే అనిషా క్లినిక్ సిబ్బంది పరారయ్యారు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముస్రిఘరారీ ఏరియాలో చాలా క్లినిక్‌లు వైద్యులు లేకుండానే నడుస్తున్నాయని, అర్హతలు లేని వాళ్లే శస్త్రచికిత్సలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

బీజేపీలో జేడీయూ విలీనం..?

ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన మాజీ సీఎం కుమారస్వామి

భారతీయ జనతా పార్టీలో జనతాదళ్ సెక్యులర్ (%జీణఖ%) విలీనంపై వాస్తున్న వార్తలపై ఎట్టకేలకు మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్పందించారు. అంతా సవ్యంగా సాగితే బీజేపీలో జేడీయూ విలీనమయ్యే ప్రశ్నే ఉత్పన్నం కాదని.. ఇద్దరం కలిసి పని చేస్తామన్నారు. మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. 'మా పార్టీ వేరే పార్టీలో విలీనం చేసే ప్రశ్నే లేదు. నేను చెబుతున్నట్లుగా బీజేపీ మంచిగా వ్యవహరిస్తే.. అంతా సవ్యంగా జరిగితే జేడీఎస్ బీజేపీలో చేరే ప్రశ్నే లేదు. కలిసి పనిచేస్తాం. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకుసాగుతున్నాం. ఇంకా వంద మంది సిద్ధరామయ్యలు తిరగబడినా మా పార్టీని ఏం చేయలేరని చెప్పాలనుకుంటున్నా'నన్నారు. ప్రధాని మోదీ, దేవెగౌడ మధ్య సంబంధాలపై ఆయన స్పందిస్తూ.. ప్రధాని మోదీ జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన సమయంలో దేవెగౌడ సైతం విమర్శించారని.. అయినా మోదీ ప్రధాని అయ్యాక దేవెగౌడ సైతం ఆయనను కలిశారన్నారు. కాంగ్రెస్‌ను ఓడించే సత్తా మా పార్టీకి ఉందని, నేను కాంగ్రెస్‌కు పూర్తిగా వ్యతిరేకినన్నారు. వారు మనతో ఎలా వ్యవహరిస్తారో, ముఖ్యమంత్రిగా నన్ను ఎలా ప్రవర్తించారో నాకు తెలుసు అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ పేరులో సెక్యులర్ అనే పదాన్ని తొలగించారని కుమారస్వామి విమర్శించారు. లౌకికవాదం అంటే ఏంటో కాంగ్రెస్‌ని అడగాలనుకుంటున్నానన్నారు. లౌకికవాదానికి, మతతత్వానికి అర్థం లేదని ఆయన అన్నారు. డీఎంకే కాంగ్రెస్, బీజేపీ రెండింటితో చేతులు కలిపిందని కుమారస్వామి ఆరోపించారు. ఇదిలా ఉండగా.. లోక్‌సభ ఎన్నికల్లో రెండు పార్టీలో పొత్తు కోసం ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే, అందరి దృష్టి మాండ్య స్థానం నెలకొన్నది. ఇక్కడి నుంచి గతంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన సుమలత అంబరీష్ ఇటీవల బీజేపీలో చేరారు. ఆమెకు మాండ్య టికెట్‌ను బీజేపీ కేటాయించింది. అయితే, ఇంత వరకు కుమారస్వామి ఆమెకు మద్దతుగా ప్రచారం చేయడం లేదు. మరో వైపు సుమలత మైసూర్ అభ్యర్థి, మైసూర్ మహారాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ్ వడియార్ తరఫున ప్రచారం నిర్వహిస్తున్నారు.

వరకట్నం తీసుకోలేదని అఫిడవిట్ ఇవ్వాలి..! ఉద్యోగులకు ప్రభుత్వం ఆదేశాలు..!

నిత్యం ఎక్కడో ఒకచోట వరకట్నం వేధింపులు చూస్తునే ఉన్నాం. ఎందరో అబలలు వరకట్న వేధింపులకు బలవుతూనే ఉన్నారు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రభుత్వ స్థాయి నుంచే వరకట్నం నియంత్రణకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ సర్వీసుల్లో పని చేసే అధికారులు, ఉద్యోగులు ఇకపై వివాహాలు చేసుకునే సమయంలో వరకట్నం తీసుకోలేరు. తమ వివాహ సమయంలో ఎలాంటి వరకట్నం తీసుకోలేదని నియామక అధికారికి అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. వివాహం జరిగిన తేదీ, సమయ తదితర వివరాలను పేర్కొంటూ అఫిడవిట్ సమర్పించాల్సిందే. అయితే, ఉపాధ్యాయ సంఘాలు అఫిడవిట్ ఇవ్వడాన్ని స్వాగతించాయి. తాము కట్నం తీసుకోబోమని విద్యార్థులతో పాటు ఇతరులను సైతం చైతన్యపరుస్తామని సంఘాలు పేర్కొంటున్నాయి. ఉత్తరప్రదేశ్ వరకట్న నిషేధ నియమాలు-2004 కఠినంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల నుంచి అఫిడవిట్ తీసుకోవాలని మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్ సందీప్ కౌర్ అన్నిశాఖ అధిపతులకు సూచనలు చేశారు. ఇందు కోసం నిర్ణీత ఫార్మాట్‌లో అఫిడవిట్‌ను నింపాల్సి ఉంటుంది. అందులో పెళ్లి సమయంలో, ఆ తర్వాత కట్నం తీసుకోలేదని పేర్కొనాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను ప్రతి ఉపాధ్యాయుడు పాటిస్తారని.. విద్యార్థులతో పాటు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. ఎడ్యుకేషనల్ ఫెడరేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ జ్యోతిప్రకాశ్ మాట్లాడుతూ.. వరకట్నం సమాజానికి శాపంగా పరిణమించిందని.. ఎంతో మంది అమాయక యువతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలకు చదువు నేర్పించాలని ఉపాధ్యాయ నేతలు సూచిస్తున్నారు. వాస్తవానికి 1999లో వరకట్న నిషేధ నియమాలను యూపీ ప్రభుత్వం రూపొందించింది.

ఆరోగ్య భద్రతకే చేతుల శుభ్రత

అనేక వ్యాధులు త్రాగే నీటి శుద్ధత, పీల్చే గాలి నాణ్యత మరియు కడిగిన చేతులు పరిశుభ్రతల మీదనే ఆధారపడి ఉంటాయి. ప్రస్తుతం 40 శాతం ప్రపంచ జనాభా చేతి శుభ్రతకు దూరంగా ఉంటూ అనేక నివారించగల వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారని తేలింది. చేతుల పరిశుభ్రతతో ముగ్గురిలో ఒకరిని డయేరియా మరియు ఐదుగురిలో ఒకరిని శ్వాస సంబంధ వ్యాధులను అరికట్టవచ్చని నిపుణులు అంటున్నారు. చేతి శుభ్రతతో 23 – 40 శాతం మందికి డయేరియా మరియు 29 – 57 శాతం జీర్ణనాళ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చు. డయేరియా వ్యాధిగ్రస్థుల్లో 58 శాతం మందిలో రోగనిరోధకశక్తి బలహీనపడిందని అంచనా వేశారు. హాండ్ వాష్‌తో జనాభాలో 16 – 21 శాతం మందికి శ్వాసకోశ సంబంధ వ్యాధులు నిరోధించబడతాయి. కోవిడ్-19 కల్లోలంలో కొట్టుమిట్టాడుతున్న ప్రపంచ మానవాళికి కరోనా విధించిన నవ్య జీవనశైలిలో చేతుల శుభ్రత అతి ముఖ్యమైనదిగా చెప్పబడింది. చేతుల శుభ్రత ప్రాముఖ్యతను, అది చేసే మేలును ప్రచారం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రతియేటా 15 అక్టోబర్ రోజున "గ్లోబల్ హాండ్ వాషింగ్ డే (ప్రపంచ చేతి శుభ్రత దినం)" పాటించుట జరుగుతోంది. ప్రపంచ చేతి శుభ్రత దినం-2020 అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా ఐక్యరాజ్యసమితి 'హాండ్ హైజీన్ ఫర్ ఆల్ (అందరికీ చేతుల శుభ్రత)'ను నినాదంగా తీసుకొని సామాన్య ప్రజలకు వివరించుట జరుగుతున్నది. నిరక్షరాస్యత, అధిక జనాభా, పేదరికం వంటి సమస్యలతో సతమతం అవుతున్న భారతీయులకు చేతుల పరిశుభ్రత పట్ల అవగాహన లేని కారణంగా అనేక వ్యాధులు ప్రబలడం సర్వసాధారణం అవుతున్నది. నేడు కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు నిరంతరం చేతులు శుభ్రం చేసుకోవడం కనీస అవసరం అయ్యింది. 2008లో ప్రారంభమైన గ్లోబల్ హాండ్ వాషింగ్ డే సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు, పౌరసమాజంలో చేతులు కడిగే సక్రమ పద్ధతులను విస్తృత ప్రచారం చేయవలసి ఉంది. చేతులు శుభ్రం చేసుకునే పద్ధతి, వాడవలసిన సబ్బు, శుభ్రత లేమితో సంక్రమించే వ్యాధుల పట్ల స్పష్టత తేవడానికి ఈ సందర్భం ప్రత్యేకంగా ఉపయోగపడాలి. బయటి నుండి ఇంటిలోకి చేరగానే చేతులను శుభ్రం చేసుకోవాలి. చేతుల శుభ్రతకు కనీసం 20 సెకన్ల సమయం ఇవ్వాలి. తుమ్మిన, దగ్గిన ప్రతిసారి చేతులు శుభ్రం చేసుకునే అలవాటు మంచిది. బయట పలు వస్తు ఉపరితలాలు మరియు కరెన్సీ తాకే వారు తప్పక చేతులను కడుక్కోవాలి. రోగులకు సహాయం చేసే వారు అత్యంత జాగ్రత్తగా హాండ్ వాష్ చేసుకోవాలి. భోజనం లేదా పలహారం చేసే ముందు మరియు తరువాత చేతుల శుభ్రత అవసరమని గుర్తుంచుకోవాలి. టాయిలెట్స్, చెత్త చెదారాన్ని ముట్టినపుడు, జంతువులను తాకినపుడు, ఇల్లు చేరినపుడు, పిల్లలను తాకేటపుడు, చేతుల అపరిశుభ్రంగా ఉన్నపుడు, వంటకు ముందు తరువాత, గాయాలను తాకిన తరువాత, జంతు మలమూత్రాలను తాకినపుడు, ముక్కు చీదిన తరువాత తప్పక హాండ్ వాష్ చేసుకోవాలి. హెపటైటిస్, ఫుడ్ పాయిజనింగ్, డయేరియా లాంటివి అపరిశుభ్ర చేతుల వల్ల వస్తాయని అంటున్నారు. భారత్‌లో 10 మిలియన్ల మంది అపరిశుభ్ర ఆహారం తీసుకున్న కారణంగా వచ్చాయని నివేదికలు తెలుపుతున్నాయి.

భారతీయుల జీవనవిధానంలో చేతులతో భుజించడం అలవాటు ఉంది. అందువల్ల చేతులు అపరిశుభ్రతగా ఉన్నతైతే వ్యాధులు రావడం ఖాయం అని మరువరాదు. సర్వే వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా 1.8 మిలియన్ల 5 ఏళ్ళలోపు పిల్లలు న్యుమోనియా మరియు డయేరియా సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారని విశ్లేషించారు. చేతులకు ఇరువైపుల, వేళ్ల మధ్య, మణికట్టు, అరచేయి, బొటనవేలు, గోర్ల భాగాలను సబ్బు (బార్ లేదా లిక్విడ్ సోప్) నురగతో ట్యాప్ వాటర్‌తో కడగడం సర్వదా అత్యవసరాని తెలుసుకోవాలి. పాత్రల్లో నిలువ ఉంచిన నీటి కన్న ప్రవహించే నీటితో హాండ్ వాష్‌చేసుకోవడమ మంచిదని తెలుసుకోవాలి. చేతులు కడిగిన వెంటనే శుభ్రమైన టవల్ లేదా గుడ్డ లేదా టిష్యూ పేపర్‌తో ఆరిపోయేలా తుడుచుకోవాలి. టవల్ పరిశుభ్రంగా లేని యెడల చేతులు శుభ్రంగా కడిగిన ప్రయోజనం శూన్యమని తెలుసుకోవాలి. ప్రయాణంలో 60 శాతం ఆల్కహాల్ కలిగిన సానిటైజర్‌ను వాడడం మంచిది. భోజనం శుభ్రంగా ఉండడంతో పాటు త్రాగు నీరు, పీల్చే గాలి మరియు తినే చేతులు కూడా పరిశుద్ధతతో ఉంటేనే మనకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలుసుకుందాం. చేతులను శుభ్రంగా కడుగుదాం, వ్యాధుల నుండి రక్షణ పొందుదాం.

హైబీపీ తగ్గాలంటే.. ఇవి తినాల్సిందే

ప్రపంచంలో అత్యధిక మందిని ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్యల్లో హైబీపీ కూడా ఒకటి. ఒత్తిడి, ఆందోళన, గుండె జబ్బులు, మద్యం అధికంగా సేవించడం.. తదితర అనేక కారణాల వల్ల చాలా మందికి హైబీపీ వస్తుంటుంది. అయితే కింద తెలిపిన సహజ సిద్ధమైన పదార్థాలను నిత్యం ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా హైబీపీ సమస్య నుంచి బయట పడవచ్చు. మరి ఆ ఆహార పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..! దాల్చినచెక్కలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దీన్ని నిత్యం ఆహారంలో భాగం చేసుకుంటే హైబీపీ తగ్గుతుంది. తేనె, దాల్చినచెక్క పొడిని నిత్యం ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుంటే హైబీపీతోపాటు పీసీవోడీ, డయాబెటిస్ సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే అధిక బరువు కూడా తగ్గుతారు. అవిసె గింజెల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి హైబీపీని కంట్రోల్ చేస్తాయి. అలాగే ఈ గింజల వల్ల ఇతర అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అవిసెగింజలను అలాగే తినవచ్చు. లేదా పొడి చేసుకుని మజ్జిగ, ఫ్రూట్ సలాడ్ వంటి వాటిలో కలుపుకుని కూడా తినవచ్చు. యాలకులను నిత్యం ఆహారంలో భాగం చేసుకోడం ద్వారా హైబీపీకి చెక్ పెట్టవచ్చు. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. అలాగే వీటిలో ఉండే ఫైబర్ మన శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.లి వెల్లుల్లి హైబీపీని తగ్గించడంలో అమోఘంగా పనిచేస్తుంది. నిత్యం ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలను పచ్చిగా తినడం వల్ల హైబీపీ, కొలెస్ట్రాల్ తగ్గుతాయి. గుండె సమస్యలు రాకుండా ఉంటాయి.

టీనేజర్ల చేతుల్లో సిగరెట్ కనిపించిందా..

- అయితే ఏం చేయాలంటే..- విషపు పడగ నీడ

ఇప్పుడు నేషనల్ మీడియాలో హాట్ టాపిక్ డ్రగ్స్. బాలీవుడ్ నటులంతా దాదాపు ఈ వలలో ఉన్నారని చెబుతున్నారు. ఓ మూడేళ్ల కింద టాలీవుడ్ లోనూ ఇదే కలకలం రేగింది. అయితే డ్రగ్స్ అనగానే అదేదో మనకు సంబంధించని వ్యవహారం అనీ మన పిల్లలదాకా అది చేరదు అని అనుకుంటే మాత్రం పప్పులో కాలేసినట్టే.సిగరెట్ ఒక టీనేజర్ చేతిలో ఉంటేనే బాధపడే మనం చాలా సింపుల్ గా అతని చేతిలోకి వీడ్ దట్టించిన సిగరెట్ చేరుతోంది అని తెలుసుకుంటే మాత్రం కాస్త భయపడాల్సిందే. ఒక్కసారి మనం సేఫ్ గానే ఉన్నాం అన్న భ్రమల్లోంచి బయటికి వస్తే గంజాయి అనే మత్తు మందు పిల్లల చేతుల్లోకి కూడా వస్తోందన్న చేదు నిజాన్ని అంగీకరించక తప్పదు.డ్రగ్స్ మాఫియాపై ప్రభుత్వాలు, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా చైతన్యం కలిగిస్తున్నా మారుమూల ప్రాంతాల్లో కూడా గంజాయి భూతం యువతను పట్టి పీడిస్తోంది. స్టూడెంట్లు జీవితాలను మత్తులో ముంచేస్తోంది. తెలుగు రాష్ట్రాలలోని అడవి ప్రాంతాలు, అంతర రాష్ట్ర సరిహద్దు జిల్లాల్లో గంజాయి మాఫియా బలంగానే ఉంది. మెట్రో పాలిటన్ సిటీస్ వరకే పరిమితమైందనుకున్న డ్రగ్స్ మాఫియా ఇప్పుడు తన వికృత వ్యాపారాన్ని అంతకంతకూ పెంచుకుంటూ పోతోంది. ఆ మాఫియానో, డ్రగ్స్ దందానో మనం ఆపలేం కానీ. మన పిల్లలని కాపాడుకోవటంలో మాత్రం శ్రద్ద తీసుకోవాల్సింది మనమే.

నిర్లక్ష్యం వద్దు : 'మన పిల్లలు అలా కాదులే' అని నిర్లక్ష్యం వద్దు. అలా అని వాళ్లకి అర్థమయ్యేంతగా ఏదో నిఘా కూడా పెట్టొద్దు కానీ. పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులని మాత్రం జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని చెబుతున్నారు. చుట్టూ ఉన్న సొసైటీ ప్రభావం కావచ్చు, ఫ్రెండ్స్ వల్ల కావచ్చు, 'ఒక్కసారి ట్రైచేసి చూద్దాం' అన్న సరదా కావచ్చు, వాళ్లలో ఉండే ఒత్తిడి కావచ్చు కారణం ఏదైనా పిల్లలు మాత్రం గంజాయి అమ్మే ముఠాలకు టార్గెట్ అవుతున్నారు. అందుకే పిల్లల్లో వచ్చే చిన్న మార్పులని గమనిస్తూ ఉండాలి. మామూలుగా ఇలాంటి అలవాట్లలో ఉన్న టీనేజర్లని వాళ్ల బిహేవియర్ లో వచ్చిన కొన్ని మార్పులని బట్టి తెలుసుకోవచ్చు%ా

ఎలా మానిపించాలి? : నిజానికి చాలామంది టీనేజర్స్, జాబ్స్ లో ఉన్న వ్యక్తులూ అది చెడ్డ అలవాటు అన్న అవగాహనతోనే ఉంటారు. లోపల మానేయాలని ఉన్నా ఎలా మానేయాలో అర్థం కాని స్థితిలో ఉండిపోతారు.అందుకే అలాంటి లక్షణాలని గమనిస్తే వాళ్లమీద అరవటం, కోప్పడటం కాకుండా ప్రేమగా మాట్లాడే ప్రయత్నం చేయాలి. మత్తు పదార్థాలకి బానిస కావటం అనేది కూడా ఒక మానసిక సమస్య అని అర్థం చేసుకోవాలి. వాళ్లని నేరస్తులుగా కాకుండా బాధితులుగానే చూడాలి. గంజాయి, కొకైన్వంటి మత్తుపదార్థాలను సైకో ట్రోఫిక్‌డ్రగ్స్‌అని పిలుస్తారు. వీటి వాడకంతో మైండ్లో ఒక రకమైన కిక్కస్తుంది. బ్రెయిన్పై ఈ డ్రగ్స్ప్రభావం ఎక్కువ ఉంటుంది. వీడ్ కి అలవాటు పడ్డ వారు త్వరగా మానుకోలేరు.అలవాటుగా మారితే సిగరెట్, ఆల్కహాల్లాగా చిట్కాలతో మానిపించడం సాధ్యం కాని పని అని డాక్టర్లు చెప్తున్న మాట. కౌన్సెలింగ్ సెంటర్ కి తీసుకుపోవటం తప్ప ఇప్పటికైతే ఇంకో మార్గం లేదు.

ఇలా తెలుసుకోవచ్చు : వీడ్ (గంజాయి)తో సాధారణంగా ఈ అలవాటు మొదలవుతుంది. దీనికి అలవాటు పడ్డవాళ్ల కళ్లు కాస్త ఎరుపురంగులో కనిపిస్తూ ఉంటాయి.ఎక్కువగా ఒంటరిగా ఉండటానికి ఇష్టపడుతూ ఉంటారు.గంటల తరబడి ఒంటరిగా ఉండడం, ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయం ఆలస్యంగా లేవటం ఉంటుంది.ఏ పనిలోనూ యాక్టివ్ గా ఉండరు.మాట్లాడే మాటలలో తేడాగా, కాస్తంత తడబడుతూ ఉంటారు. శుభ్రతను ఎక్కువగా పట్టించుకోక మాసిన దుస్తులతో తిరుగుతుంటారు.ఉన్నట్టుండీ ఖర్చులు పెరిగిపోతాయి. డబ్బులు కోసం పదేపదే అడుగుతుంటారు తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తుంటారు. ఏదో ఒక అబద్దం చెప్పి ఎలాగైనా ఇప్పటికిప్పుడు డబ్బు కావాలి అన్నట్టు ప్రవర్తిస్తారు.అనవసరంగా కోపం తెచ్చుకుంటూ అసహనంగా ఉంటారు. రెగ్యులర్ గా ఇంటికి లేట్ గా రావటం, వచ్చిన వెంటనే ఎవ్వరితోనూ మాట్లాడకుండా గదిలోకి వెళ్ళి నిద్రపోవటం చేస్తారు.ఫ్రెండ్స్ దగ్గర అప్పులు చేస్తారు. అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్తారు.

ప్రణాళికతో 'పని'పట్టండి!

అమ్మకు పనిభారం పెరుగుతున్నది. మఖ్యంగా ఉద్యోగాలు చేసే తల్లులకు అనుక్షణం భారంగానే గడుస్తున్నది. పైగా పిల్లలు ఇంటి దగ్గరే ఉంటుండటంతో ఇంటిపని, ఆఫీస్‌పని నెట్టుకురావాలంటే ప్రణాళిక అవసరం. ఇంటి దగ్గరే ఉన్నాం కదా! అనే ఫీలింగ్ అన్నింటా ఆలస్యానికి దారితీస్తుంది. చిన్న చిన్న పనులే అయినా.. తర్వాత చూద్దాంలే అనుకుంటే కొండలా పేరుకుపోతాయి. ఆఫీస్‌కు వెళ్తున్నప్పుడు ఎలాగైతే చకచకా పనులు చక్కబెట్టుకునేవారో ఇప్పుడూ అదే పద్ధతిని ఫాలో అయిపోవాలి. పిల్లలకు ఆన్‌లైన్ తరగతులు జరుగుతున్నాయి. బడి వేళకు ఎలాగైతే వారిని సిద్ధం చేసేవారో.. ఇప్పుడూ అదే సమయపాలన కొనసాగించండి. ఏ మాత్రం నిర్లిప్తత వహించినా రోజంతా తికమక అయిపోతుంది. మధ్యాహ్నం అందరూ ఒకేసారి భోజనం చేసేలా ప్లాన్ చేసుకోండి. దీని ద్వారా సమయం కలిసి వస్తుంది. పిల్లలు కూడా స్కూల్ టైమ్ టేబుల్ పాటించేలా చూసుకోండి. ఉరుకులు పరుగులకు ఫుల్‌స్టాప్ పెట్టి.. సాయంత్రం కాసేపు పిల్లలతో సరదాగా గడపండి. పిల్లల చేతికి సెల్‌ఫోన్ ఇచ్చి మీ పనుల్లో పడిపోకుండా... వారికి కొంత సమయం కేటాయించండి. ఆ రోజు చెప్పిన పాఠాల గురించి మాట్లాడండి. ఏమైనా హోమ్‌వర్క్‌లు ఉంటే చేయించండి. పిల్లలకూ ఆనందం కలుగుతుంది. మీకూ పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతగా ఇబ్బంది అనిపిస్తే.. రాత్రి వంటపని మీ ఆయనకు అప్పగించి పిల్లల బాగోగులు మీరు చూసుకోండి. పనుల ఒత్తిడిలో వ్యక్తిగత ఇష్టాలను త్యాగం చేయొద్దు. పదిహేను నిమిషాలైనా నచ్చిన పుస్తకం చదవడమో, మెచ్చిన మ్యూజిక్ వినడమో చేయండి. దీనివల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుంది. నిద్రా సమయాన్ని మాత్రం కుదించుకునే ప్రయత్నం చేయొద్దు. రోజంతా ఉత్సాహంగా సాగాలంటే చిన్న చిన్న వ్యాయామాలు అలవాటు చేసుకోండి. ఉదయం, వీలు కాకపోతే సాయంత్రం అరగంట నడవండి. బయటకు వెళ్లేంత సమయం లేకపోతే డాబా మీదో, వీధిలోనో పచార్లు చేయండి.

అల్లం చేసే మేలు

వడ ఇష్టంగా తినాలంటే అంచుకు అల్లం పచ్చడి కావాల్సిందే. చప్పటి ఉప్మా కూడా పంటికిందికి అల్లం రాగానే టేస్టీగా మారిపోతుంది. ఇక అల్లం టీ తాగితే ఉంటుందీ.. ఇలా సిప్ చేయగానే అలా అద్భుతః అనేస్తాం. చుక్క చుక్కలో అల్లం ఫ్లేవర్‌ను ఎంజాయ్ చేస్తూ, చాయ్ ఎక్కడ అయిపోతుందోనని మెల్లమెల్లగా తాగుతాం. జిహ్వకు రుచిని అందించే అల్లం.. శరీరానికి కావాల్సినంత మేలు చేస్తుంది. అల్లంలో నీటి శాతం ఎక్కువ. కార్బోహైడ్రేట్లు, ఫైబర్, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్-సి ఇలా శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ అల్లంలో ఉన్నాయి. రోగనిరోధకశక్తిని పెంచి ఇన్‌ఫెక్షన్లను ఎదుర్కొంటుంది. అల్లంలో యాంటీవైరల్, యాంటీబ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి అలర్జీలను దూరం చేస్తాయి. జలుబు, దగ్గును తగ్గిస్తాయి. ఆస్తమా నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అల్లం శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో అల్లం వాడితే పొత్తికడుపులో నొప్పి తీవ్రత తగ్గుతుంది. నెలసరి సమస్యలనూ నియంత్రిస్తుంది. అల్లం జీర్ణక్రియలు సాఫీగా జరిగేలా చేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అసిడిటీని అరికడుతుంది. బరువు తగ్గించడంలోనూ సాయపడుతుంది. జలుబు చేసినప్పుడు అల్లం టీ తాగితే త్వరగా ఉపశమనం లభిస్తుంది. రోజుకు ఒకసారి అల్లం టీ తాగితే రుచితోపాటు మనసుకు సాంత్వన కూడా లభిస్తుంది.

ప్రసవం తరువాత... తగ్గేలా

కొంతమందిలో ప్రసవం తరువాత పిరుదులు, నడుము భాగాల్లో కొవ్వు పేరుకుపోతుంది. ఆ సమస్యని అదుపులో ఉంచాలంటే... గర్భం దాల్చినప్పుడు... ఈ సమయంలో మహిళలు బరువు పెరుగుతారు. ముఖ్యంగా పొట్ట, నడుము చుట్టూ కొవ్వు చేరుతుంది. ఎక్కువ గంటలు కూర్చోవడం, అతిగా ఆహారం తీసుకోవడం వల్ల ఇలా జరగొచ్చు. ప్రసవం తరువాత బరువు తగ్గడం కొంచెం కష్టమైనా... ప్రయత్నిస్తే సాధ్యమే. అప్ డౌన్ స్టెప్... చిన్న బల్లను తీసుకోవాలి. దీనిపై కనీసం ముప్పైసార్లు ఎక్కి దిగాల్సి ఉంటుంది. ఇలా చేస్తే నడుముభాగంలో కొవ్వు తగ్గుతుంది. స్క్వాట్స్... వీటితో తీరైన శరీరాకృతి సొంతమవుతుంది. ముందుగా నిటారుగా నిల్చోవాలి. కాళ్ల మధ్య అడుగు-అడుగున్నర దూరం ఉండేలా చూసుకోవాలి. చేతులను ముందుకు చాచి గాల్లో కూర్చుంటున్నట్లుగా కిందకు కూర్చునే ప్రయత్నం చేస్తూ పైకి లేవాలి. ఇలా కనీసం అరవైసార్లు చేసేందుకు ప్రయత్నించాలి. సైక్లింగ్, నడక, ఈత... కొన్ని గంటలపాటు శరీరం చురుగ్గా ఉండాలంటే సైకిలు తొక్కాలి. నడిచినా, ఈత కొట్టినా బరువు తగ్గడం చాలా సులువవుతుంది.వ్యాయామంతోపాటు... ఆహారంపై దృష్టి పెట్టాలి. ప్రతిరోజూ ఉదయం గోరువెచ్చటి నీరు తాగాలి. టీకి బదులుగా గ్రీన్/లెమన్ టీ తీసుకోవాలి. ఎల్లప్పుడూ వెన్నెముక నిటారుగా ఉండేలా చూసుకోవాలి.

సంస్కారాలు

గృహస్థు పాటించాల్సిన సంస్కారాల గురించి మనకు మన ప్రాచీన మహర్షులు గృహ్య సూత్రాల రూపంలో, కొన్ని వేల సంవత్సరాల క్రితమే చెప్పి ఉన్నారు. సంస్కారం అంటేనే సంస్కరించునది అని అర్థం. అంటే, ఈ సంస్కారాలు పాటించడం ద్వారా మనిషి సంస్కారవంతుడు అగుచున్నాడు. ఏవిధంగా అయితే మట్టిలో ఇతర ఖనిజలవణాలతో కలిసిపోయి దాదాపుగా మట్టిలాగే దొరికిన బంగారం, సంస్కరించబడి, అనుభవయోగ్యమైన సువర్ణంగా, ఆభరణాలుగా మారుతుందో, అలాగే మనిషి కూడా సంస్కారాలు పాటించడంద్వారా ఉన్నతమైన జీవన విధానాన్ని, పరిపక్వమైన మానసికస్థితిని పొందుచున్నాడు. తద్వారా సమస్తజనాలూ సుఖసంతోషాలతో నివసించగలిగేలా క్రమశిక్షణతో కూడిన నడవడికగల ఒక సర్వోన్నత ధార్మికసమాజాన్ని నిర్మించగలిగాడు. సంస్కారాల సంఖ్యగురించి అభిప్రాయ భేదాలున్నా, లోకంలో ప్రాచుర్యంపొందినవి మాత్రం పదహారే. ఈ పదహారు రకాల సంస్కారాల గురించి, అవి అనుసరించాల్సిన సమయాల గురించి, వాటి విధానాల గురించి, ఈ వ్యాసంలో క్లుప్తంగా తెలుసుకుందాం. మనిషికి ఈ సంస్కారాలు జరిగినట్లుగా మనకంటికి ఏమైనా మార్పులు కనిపిస్తాయా? అంటే కొన్ని సంస్కారాల తాలూకు మార్పులు కంటికి కనిపిస్తాయి, కొన్ని కనిపించవు. ఎందుకంటే, కొన్ని సంస్కారాలు శరీర సంబంధ వేషభాషలలో మార్పులు తీసుకొస్తే, కొన్ని సంస్కారాలు మానసిక పరిపక్వతనీ, ఉన్నతమైన ఆలోచనావిధానాన్నీ, సామాజిక శ్రేయస్సును కలిగిస్తాయి. శరీర సంబంధ మార్పులు కంటికి కనిపిస్తాయి, కానీ మానసికమైన మార్పులు మాత్రం వారి ప్రవర్తనలో, మాట్లాడే విధానంలో, ఎదుటివారిని గౌరవించే తీరులో, వారు తీసుకునే నిర్ణయాలలో ప్రతిబింబిస్తాయి. ఏది ఏమైనా, 'వస్త్రేణ వపుషా వాచా విద్యయా వినయేనచ వకారైः పంచభిర్యుక్తः నరోభవతి పూజితः' అను ఆర్యోక్తిని అనుసరించి, ఒక వ్యక్తి గౌరవించబడాలంటే, పంచవకారాలైన వస్త్రం, వేషభాషలు, విద్యా వినయాలను పాటించాలి. వాటిని నేర్పించేది కూడా ఈ సంస్కారాలే. గర్భాధానం మొదలుగాగల పదిహేను సంస్కారాలు మనిషి జీవించి వుండగా జరిపించేవి కాగా, పదహారవ సంస్కారమైన అంత్యేష్టిమాత్రం మనిషి మరణించిన తరువాత జరిపించేది. ఇది మానవశరీరాన్ని అగ్ని మొదలైన పంచభూతాలకు హవిస్సుగా అర్పించే పరమ పవిత్రమైన సంస్కారంగా శాస్త్రాలు పేర్కొన్నాయి. దాదాపుగా ప్రతి సంస్కారమూ అగ్నిని ఆధారంగాచేసుకునే జరపాలని సమస్త గృహ్యశాస్త్రాలూ చెప్తున్నాయి. సంస్కారాల వలన సంస్కరింపబడి, దయ ఓర్పు మొదలైన ఆత్మగుణాలు కలిగినవారు పరమపదాన్ని పొందుతారని స్మృతులు చెప్తున్నాయి. సంస్కారాల వరుసక్రమంలో అభిప్రాయ భేదాలున్నా, దాదాపుగా అందరూ అంగీకరించిన వరుసక్రమాన్ని అనుసరించే వాటిని వివరించడం జరుగుతుంది.

వజ్రాల సీతాకోక చిలుకల బ్యాగు.. విలువెంతో తెలుసా!

రోమ్: సాధారణంగా ఓ హ్యాండ్ బ్యాగు ఖరీదు 500 రూపాయల నుంచి ప్రారంభమై వేలల్లో ఉంటుంది. ఇక కొన్ని ప్రత్యేకమైన బ్రాండ్స్‌కు చెందిన ఫ్యాషన్ హ్యాండ్ బ్యాగుల విలువ లక్షల్లో ఉంటుంది. కానీ ఇటలీకి చెందిన ఓ బ్యాగుల కంపెని ఇటివల తయారు చేసిన బ్యాగు విలువ తెలిస్తే అందరూ నోళ్లు వెల్లబెట్టాల్సిందే. అలిగేటర్(మొసలి జాతికి చెందిన) చర్మంతో తయారు చేసిన ఈ చిన్న బ్యాగు విలువ రూ. 53 కోట్లు అంట. దీంతో ప్రస్తుతం ఇది ప్రపంచంలోని అంత్యంత ఖరీదైన బ్యాగు అయ్యింది. అయితే దానికి ఎందుకు అంతా ఖరీదు అని ఆలోచిస్తున్నారు. ఎందుకంటే ఈ బ్యాగును వజ్రాలు, మరకత మాణిక్యాలతో పాటు విలువైన రాళ్లతో అలంకరించారు. దీనిని బోరిని మిలానేసి అనే లగ్జరీ లెదర్ హ్యాండ్ బ్యాగుల కంపెనీ తయారు చేసింది. చూడగానే కళ్లు చెదిరిలా తయారు చేసిన ఈ బ్యాగును అలిగేటర్ చర్మంతో తయారు చేసిన ఈ బ్యాగుపై తెల్లరంగు బంగారంతో తయారు చేసిన 11 సీతాకోక చిలుకలను అమర్చారు. ఈ సీతాకోక చిలుకలపై మొత్తం 30 క్యారట్ల వజ్రవైఢూర్యాలు, అరుదైన మరకత మాణిక్యాలను పొదిగారు. అయితే ఈ బ్యాగు తయారు చేసేందుకు దాదాపు 1000 గంటలకు పైగా సమయంలో పట్టిందని ఈ సంస్థ వెల్లడించింది. దీనితోపాటు ఇలాంటివే మరో రెండు బ్యాగులను కూడా ఈ సంస్థ తయారు చేసింది. కాగా ఖరీదైన ఈ హ్యాండ్ బ్యాగులను మహాసముద్రాల కాలుష్యంపై అవగాహన కలిగించేందు కోసమే తయారు చేసినట్లు బోరిని మిలానేసి సంస్థ తెలిపింది. వీటి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బును సముద్ర కాలుష్య నివారణకు వినియోగిస్తామని ఈ సంస్థ వెల్లడించింది. అయితే దీనిని ఇంతవరకు ఎవరూ ఖరీదు చేయలేదని ఆ సంస్థ పేర్కొంది. ప్రపంచలోనే అంత్యంత ఖరీదైన ఈ బ్యాగును ఏ సంపన్నులు సొంతం చేసుకుంటారో వేచి చూడాలి.

పుష్కరతుంగ... భద్రగంగ

జలాన్ని దేవతా రూపంలో తల్లిగా భావించి పూజించడం హిందువుల సంప్రదాయం. నదీస్నానాలు, కోనేటి స్నానాలు, మంగళ స్నానాలు, సముద్ర స్నానాలు... అలాగే తీర్థ యాత్రలు, పుణ్య క్షేత్రాలు దర్శనం... సమస్తం నీటితో ముడిపడి వున్నాయి. నదీ స్నానాలలో పుష్కర స్నానం పుణ్య ప్రదమని హిందువుల విశ్వాసం. సకల జీవరాశులకు ప్రధానమైన జలస్నానం ప్రాముఖ్యతను గుర్తుచేసేవే పుష్కరాలు. 'తుంగే పానీ.. గంగే స్నానే' అన్నది ఆర్యోక్తి. గంగానదిలో స్నానం చేస్తే ఎంత పుణ్యం వస్తుందో తుంగభద్ర జలాలు తాగితే అంతే పుణ్యం వస్తుందని దీనికి అర్థం! అసలు తుంగభద్ర నది ఎలా ఏర్పడిందో తెలుసుకుందాం. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి సముద్రంలో వేయగా శ్రీ మహావిష్ణువు వరాహావతారమెత్తి తన కోరలతో భూమిని సాగరం నుండి పైకెత్తి సర్వజీవులనూ రక్షించాడు. తుంగ (ఎత్తు) నుండి రావడం వల్ల తుంగానదిగానూ, హిరణ్యాక్షుని సంహరించే సమయంలో వరాహరూపుడైన విష్ణువు కుడి కోర నుండి కారిన లాలాజలం భద్రానదిగానూ ఉద్భవించాయి.పుష్కరాలు జరిగే 12 నదులలో తుంగభద్ర ఒకటి. రాష్ట్రంలో చివరి తుంగభద్ర పుష్కరాలు 2008 లో జరిగాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి తుంగభద్ర పుష్కరాలు ఇవే. నవగ్రహాల్లో ఒకటైన గురు గ్రహం సంవత్సరానికి ఒకసారి చొప్పున 12 రాశుల్లో పరిభ్రమిస్తుంటుంది. బృహస్పతి మకరరాశిలో ప్రవేశించే సమయంలో తుంగభద్ర నదికి పుష్కరాలు నిర్వహిస్తారు. ఈ పుష్కరాలు జరిగే 12 రోజుల్లో ముక్కోటి దేవతలు ఆ నదిలో కొలువై ఉంటారని, ఈ సమయంలో ఆ నదిలో స్నానమాచరించిన వారి పాపాలు తొలిగి.. పుణ్యం సిద్ధిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.ప్రముఖ దేవాలయాలను తాకుతూ వెళుతున్న తుంగభద్ర..కర్ణాటక: శృంగేరి (చిక్కగుళూరు), పంపావతి దేవాలయం(కంప్లి), హరిహరేశ్వర దేవాలయం(హంపి).ఆంధ్రప్రదేశ్: రాఘవేంద్రస్వామి ఆలయం, (మంత్రాలయం), శివరామాలయం (గుంద్రేవుల).తెలంగాణ: సంతాన వేణుగోపాలస్వామి ఆలయం (వేణిసోంపురం), వైకుంఠ నారాయణ స్వామి ఆలయం (రాజోళి), సూర్యనారాయణ స్వామి ఆలయం (పుల్లూరు), జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు (అలంపూర్), సంగమేశ్వరాలయం. తుంగ, భద్ర నదులు కలసి కర్ణాటక రాష్ట్రంలోని పశ్చిమ కనుమల నుంచి ప్రవహిస్తాయి. ఈ రెండు నదులు కలిసి తుంగభద్ర నదిగా మారి.. కర్ణాటకలో కృష్ణా పరివాహక ప్రాంతం మీదుగా ప్రవహిస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కౌతాళం మండలం మేళగనూరు వద్ద ప్రవేశిస్తుంది. తెలంగాణలో జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కుట్కనూరు వద్ద తుంగభద్ర రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. అనంతరం పులికల్, రాజోళి, పుల్లూరు మీదుగా సాగుతూ నదీతీరంలో కొలువైన దేవతల పాదాలను అభిషేకిస్తూ.. సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. తుంగభద్ర నది రాష్ట్రంలో ప్రవేశించిన తర్వాత సుమారు 90 కిలోమీటర్ల మేర ప్రవహించి సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో సంగమం అవుతున్నది. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురువడంతో తుంగభద్ర నది జలకళను సంతరించుకుంది.

చేపలో ఎన్ని పోషాకాలున్నాయో..

తెలుసా...?

హైదరాబాద్ : చేపల పులుసే కాదు, చేపల వేపుడు కూడా అద్భుతంగానే ఉంటుంది. అయితే ఏదో ఒక రూపంలో చేపలను వారంలో కనీసం 2 లేదా 3 సార్లు తీసుకుంటే మనకు అనేక అద్భుతమైన లాభాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.వయస్సు మీద పడడం వల్ల ఎవరికైనా సహజంగానే మతిమరుపు వస్తుంటుంది. కొందరికి ఇది తీవ్రతరమై అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అలాంటి సమస్య ఉన్నవారు చేపలను తినడం వల్ల ఆ సమస్య నుంచి బయట పడవచ్చని 2016లో పలువురు అమెరికన్ సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలో వెల్లడైంది. చేపలను తినడం వల్ల మెదడు బాగా పనిచేస్తుందట. జ్ఞాపకశక్తి పెరుగుతుందని వారు చెబుతున్నారు.-చేపలను బాగా తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ కార్డియాలజీలో ఓ అధ్యయన వివరాలను ప్రచురించారు. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో ఉండే ట్రై గ్లిజరైడ్లను తగ్గిస్తాయి. దీంతో రక్తనాళాల్లో ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా, గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. -చేపలను తరచూ తినడం వల్ల వాటిల్లో ఉండే డోపమైన్, సెరొటోనిన్ అనే హార్మోన్లు డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. నిత్యం ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళన తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. -చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. అలాగే పెద్దపేగు, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, పాంక్రియాటిక్ క్యాన్సర్ తదితర క్యాన్సర్లు రాకుండా ఉంటాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ఓ అధ్యయ వివరాలను ప్రచురించారు.

ప్రకృతిని పరిరక్షించుకోకపోతే విపత్తులు తప్పవు

- తిండిగింజలు - 2.3 కోట్ల టన్నులు - కూరగాయలు - 2.1 కోట్ల టన్నులు - ఏటా మనం వృథా చేస్తున్న ఉత్పత్తులు (ఆహార శుద్ధీకరణ మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం...)
- పండ్లు- 1.2 కోట్ల టన్నులు - ఈ వృథా మొత్తం విలువ - 440 కోట్ల డాలర్లు (రూ. 32,329 కోట్లు)
- ఈ ఆహార వృథా ద్వారా ఉత్పత్తి అయ్యే చెత్తను కూడా పరిగణనలోకి తీసుకుంటే విలువ: 1,060 కోట్ల డాలర్లు(రూ. 77,885 కోట్లు)



హరివిల్లులో ఏడు రంగుల స్థానంలో ఒక రంగు మాత్రమే ఉంటే? భూమ్మీద తెల్లటి పూలు మాత్రమే పూస్తే? పండ్లు అన్నింటి రుచి ఒకేలా ఉంటే? అబ్బే... ఏం బాగుంటుంది అంటున్నారా? నిజమే. అన్నీ ఒకేలా ఉంటే బోర్ కొట్టేస్తుంది! వైవిధ్యం అనేది మనసుకు ఆనందం కలిగిస్తుంది! ప్రయోజనాలూ బోలెడు! కానీ.. ఈ విషయం మనిషికి పూర్తిగా అర్థమైనట్లు లేదు. ఎందుకంటే.. మన మనుగడనే ప్రశ్నార్థకం చేస్తుందని తెలిసినా... వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్ తదితరాల పేరుతో.... అడవులు, నదులు, సరస్సులు, నేలలను నాశనం చేస్తూనే ఉన్నాడు! వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) సిద్ధం చేసిన లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ -2020 చెబుతున్నది ఇదే! కోవిడ్ మహమ్మారి విజృంభణ కొనసాగుతూనే ఉంది. కోట్ల కేసులు.. లక్షల్లో మరణాలు... ఆర్థిక వ్యవస్థ ఛిద్రం.. ఉద్యోగాల కోత. ఇలా ఎన్నెన్నో సమస్యలకు ఒక వైరస్ కారణమైందంటే ఆశ్చర్యం అనిపించక మానదు. కానీ.. కోట్ల సంవత్సరాలపాటు జంతువుల్లో నిక్షేపంగా బతికిన ఈ వైరస్‌లు ఈ మధ్య కాలంలో మనిషికి ఎందుకు సంక్రమిస్తున్నాయో.. కారణమేమిటో మీరెప్పుడైనా ఆలోచించారా? హెచ్1ఎన్1 కానివ్వండి, చికెన్ గున్యా కానివ్వండి. స్వైన్‌ఫ్లూ కానివ్వండి అన్నీ జంతువుల నుంచి మనిషికి సోకిన వ్యాధులే. ఇప్పుడు కోవిడ్%--%19 కూడా. మనిషి ఎప్పుడైతే అటవీ సంపదను తన స్వార్థం కోసం విచ్చలవిడిగా వాడటం మొదలుపెట్టాడో అప్పటి నుంచే ఈ సమస్య కూడా పెరగడం మొదలైందని అంటారు నిపుణులు.ప్రకృతిని, జీవజాలాన్ని పరిరక్షించుకోవడం ఇప్పటికైనా నేర్చుకోకపోతే కోవిడ్%--%19 తరహా విపత్తులు మరిన్ని ఎదుర్కోక తప్పదని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ తన లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ %--%2020లో స్పష్టం చేసింది. రెండేళ్లకు ఒకసారి విడుదల చేసే లివింగ్ ప్లానెట్ రిపోర్ట్‌ను ఈసారి దాదాపు 125 మంది నిపుణులు కలిసి సిద్ధం చేశారు. 1970 నుంచి 2016 మధ్యకాలంలో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 21 వేల క్షీరదాలు, పక్షులు, జలచరాలు, సరిసృపాలు సంతతిని పరిశీలిస్తూ సిద్ధం చేసిన ఈ నివేదిక దాదాపు 164 పేజీల నిడివి ఉంది. ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూడబ్ల్యూఎఫ్ పరిశీలించిన వాటిల్లో మూడింట రెండు వంతుల జంతుజాలం క్షీణావస్థలో ఉంది. మొక్కల విషయానికొస్తే... ప్రతి ఐదింటిలో ఒకటి అంతరించిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు నివేదిక చెబుతోంది. గత ఏడాది ఉష్ణమండల ప్రాంతాల్లోని అడవులనే పరిగణనలోకి తీసుకుంటే.. ఆరుసెకన్లకు రెండు ఎకరాల చొప్పున నష్టపోయామని నివేదిక తెలిపింది. అడవులు నరికివేసి వ్యవసాయం చేయడం మొదలుకొని నదీజలాల కాలుష్యంతో జలచరాలకు ముప్పు తేవడం వరకూ అన్నింటి ఫలితంగా భూమి ఇప్పుడు అత్యవసర సాయం కోరుతూ ఆక్రందనలు చేస్తోందని వివరించింది. ఈ పరిస్థితిలో ఏమాత్రం మార్పు లేకపోతే ఇంకో పదేళ్లలో సరిచేసుకునేందుకు వీలు కానంత పెద్ద ప్రమాదంలో పడతామని హెచ్చరించింది. అయితే ఇప్పటికైనా పరిస్థితి మించిపోలేదని, దేశాలన్నీ కలిసికట్టుగా పచ్చ'ధనం' పండిస్తే.. వినియోగం విషయంలో మనల్ని మనం మార్చు కోగలిగితే భూమి మరికొన్ని కాలాలపాటు పచ్చగా ఉండేందుకు అవకాశం లేకపోలేదని చెబుతోంది ఈ నివేదిక.

ఇవీ కారణాలు భూ వినియోగంలో మార్పులు. అటవీ విస్తీర్ణం వేగంగా తగ్గిపోతూ ఉండటం, జంతుజాలాల ఆవాస యోగ్య ప్రాంతాలు కుంచించుకుపోవడం జీవవైవిధ్యం తగ్గుదలకు ఒక కారణం. ప్రకృతి వనరుల విచ్చలవిడి వాడకం రెండో కారణం. ఇన్వేసివ్ స్పీషీస్ (ఇతర జీవావరణాల నుంచి వచ్చిన జంతువులు, పక్షులు, మొక్కలు) మూడో కారణం. నాలుగవ, ఐదవ కారణాలుగా కాలుష్యం, వాతావరణ మార్పులను పేర్కొనవచ్చు. భారత్‌తోపాటు ఆసియా పసిఫిక్ ప్రాంతంలో జీవ వైవిధ్యతలో తగ్గుదలకు ప్రధానంగా వాటి ఆవాస ప్రాంత నష్టం కారణం కాగా.. ఇన్వేసివ్ స్పీషీస్, వ్యాధులు, అతి వాడకం ఇతర కారణాలుగా కనిపిస్తున్నాయి. భారత్‌లో నగరీకరణ, వ్యవసాయ కార్యకలాపాలు, కాలుష్యం వంటి కారణాల వల్ల చిత్తడి నేలలు దాదాపు లేకుండా పోయాయని లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ రిపోర్ట్ స్పష్టం చేసింది. అటవీ ప్రాంతాలు తగ్గడంతో జంతు సమూహాల్లోని సంఖ్య కూడా తగ్గిపోతోందని, ఇది కాస్తా సంతానోత్పత్తిపై ప్రభావం చూపడంతోపాటు వ్యాధులు ప్రబలేందుకు కారణమవుతోందని ఈ నివేదిక తెలిపింది. గత ఏడాది భారత్‌లో అటవీ భూములను ఇతర అవసరాల కోసం మళ్లించాలన్న అభ్యర్థనలు దాదాపు 240 వరకూ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాగా.. సుమారు 99 శాతం ప్రతిపాదనలకు అనుమతి లభించిందని ఈ నివేదిక తెలిపింది.

సమీకృత విధానంతోనే పరిష్కారం... వేగంగా తగ్గిపోతున్న జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించాలన్నా, తద్వారా మానవ మనుగడను మరింత సుస్థిరం చేసుకోవాలన్నా ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయాల్సిందే. ఆహార ఉత్పత్తిని, వాణిజ్యాన్ని మరింత ప్రకృతి అనుకూలమైన పద్ధతుల్లో చేపట్టడం ఇందులో ఒకటి మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఆహారంలో కనీసం మూడో వంతు వృథాగా చెత్తబుట్టల్లోకి చేరుతుండటం జీవవైవిధ్యానికి ఏమాత్రం మంచిది కాదు. ఈ వృథా కారణంగా గాల్లోకి చేరుతున్న విషవాయువులు వైమానిక రంగ ఉద్గారాల కంటే ఎక్కువగా ఆరు శాతం వరకూ ఉండటం గమనార్హం. ఆహార రంగం ద్వారా వెలువడుతున్న విషవాయువుల్లో 24 శాతం సరఫరా నష్టాలు, వినియోగదారులు వృథా చేయడమేనని నివేదిక తెలిపింది.ఈ నష్టాలన్నింటినీ తగ్గించుకోగలిగితే జీవవైవిధ్యం పెంపునకు తోడ్పడినట్లే. భారత్ విషయానికి వస్తే.. ఉత్పత్తి అవుతున్న ఆహారంలో వృథా అవుతున్నది దాదాపు 40 శాతం. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటివి ఈ నష్టాన్ని 10 నుంచి 15 శాతంగా మాత్రమే చెబుతున్నా అంతర్జాతీయ సంస్థలు 40 శాతంగా లెక్కవేస్తున్నాయి. జంతుజాలాన్ని, ప్రకృతిని పరిరక్షించడం జీవవైవిధ్యం కోసం కీలకమైనప్పటికీ కేవలం ఈ చర్యల ద్వారా మాత్రమే పరిస్థితిని పారిశ్రామిక విప్లవం మునుపటి స్థాయికి తీసుకువెళ్లలేమని వీటికి ఇతర అంశాలూ కూడా జోడిస్తేనే మేలు జరుగుతుందని ఈ నివేదిక స్పష్టం చేసింది.

అబ్బాయిలూ.. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్'

మనసును తాకండి. అందమే అంతా కాదు. అబ్బాయిలూ.. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్'. ఆశల్ని తుంచేయకండి. నవ్వుల్ని ఆర్పేయకండి. అమ్మాయిల్ని.. జబ్బున పడేయకండి. కొత్త కొరియన్ 'పాప్'! గర్ల్ బ్యాండ్ పాడుతోంది. ప్రపంచం ఇష్టంగా వింటోంది. "నీ కళ్ల ముందే కూలిపోతున్నా.. పాతాళంలోకి జారిపోతున్నా.. అయినా రెండు చేతులతో నా ఆశను పట్టుకుని పైకి ఎగబాకుతున్నా."పాడుతున్నారు 'బ్లాక్‌పింక్' గర్ల్స్. "నన్ను చూడు, నీకు ఏమనిపిస్తోంది?" అని.. కొనసాగింపుగా అడుగుతున్నారు జెన్నీ, జిసూ, లిసా, రోజ్. ఎవరిని అడుగుతున్నారు! ఆడపిల్లకు ఆశలు కల్పించి పారిపోయే మగధీరుడొకడు ఉంటాడు కదా, అతడిని.కొరియన్ గర్ల్ పాప్ బ్యాండ్ 'బ్లాక్‌పింక్' కొత్త ఆల్బమ్ 'ది అల్బమ్' లోని ఎనిమిది పాటల్లో ఒకటైన 'హౌ యు లైక్ దట్' లోని కూలిన ఆశల గీతమిది. అక్టోబర్ 2న ఈ నలుగురమ్మాయిల బ్యాండ్ విడుదల చేసిన 'ది ఆల్బమ్' అక్టోబర్ 26 నాటికి ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల 20 వేల కాపీలకు పైగా అమ్ముడై చరిత్ర సృష్టించింది. దక్షిణ కొరియా అంటే ఇంతవరకు ఆ ఏడుగురు అబ్బాయిల బి.టి.ఎస్. బాయ్ బ్యాండ్ మాత్రమే. వారే పాప్ హీరోలు, వారే పాప్ కింగులు. ఇప్పుడీ గర్ల్ బ్యాండ్ 'బ్లాక్‌పింక్' ధాటికి ఆ ఏడుగురు 2013 నుంచీ నిర్మించుకుంటూ వస్తున్న 'పాప్' లోక దుర్భేద్య మహా సామ్రాజ్యం బీటలు వారబోతున్న దృశ్యం లీలగా ఆవిష్కృతం కాబోతున్నట్లే ఉంది. బ్లాక్‌పింక్ వరుసగా మూడో వారం 'బిల్‌బోర్డ్ 200' లిస్టులో తొలి పదిస్థానాలలో ఉంటూ వస్తోంది! ఆల్బమ్'లోని రెండో ట్రాక్ 'ది ఐస్ క్రీమ్'! 'దాహంగా ఉన్నట్లున్నావు.. కొంచెం దగ్గరకు రా..' అని కోన్‌ల లా మూతిని తెరిచి మూడు నిముషాల మూడు సెకన్లలో అబ్బాయిల్ని ఫ్రీజ్ చేసేసే బ్లాక్‌పింక్ గర్ల్స్.. మూడో ట్రాక్ 'ప్రెట్టీ శావేజ్'లో 'బాయ్స్.. మేం వైలెంట్‌గానే ఉంటాం. తట్టుకోగలిగితే ఉండండి' అని కొంచెం రూడ్‌గానే చెబుతారు. 'రూడ్ కాదు, అందరికన్నా రూడ్' అని ఇప్పటికే, ఈ నాలుగేళ్లలో ఈ నలుగురు పిల్లలకు పేరొచ్చేసింది! 2016లో ప్రారంభించారు బ్లాక్‌పింక్ పాప్ బ్యాండ్‌ని. ఈ ఎనిమిది ట్రాక్‌లకు ముందు ఐదు సింగిల్స్ ఉన్నాయి. అసలు వాటితోనే వాళ్లేమిటో చూపించారు.ఆ ఎనర్జీని తట్టుకోవాలంటే మళ్లీ వాళ్ల దగ్గరికే వెళ్లాలి 'ది ఐస్ క్రీమ్' కోసం! మొత్తం 174 సౌత్ కొరియన్ గర్ల్ గ్రూప్స్ ఉన్నాయి. వాటిల్లో పది లక్షల ఆల్బమ్ కాపీలు అమ్ముడై రికార్డు నెలకొల్పిన తొలి బ్యాండ్ 'బ్లాక్‌పింక్'! ఏమిటి బ్లాక్‌పింక్ అంటే?! ఈ అమ్మాయిలు కల్పించిన అర్థం.. 'అందమే అంతా కాదు' అని! అమ్మాయిల్ని అందమైన పింక్ గులాబీతో పోలుస్తాం. 'అందాన్నే చూడకండి' అంటూ పింక్‌కి బ్లాక్‌ని జోడించి బ్లాక్‌పింక్ అని తమ బ్యాండ్‌కి పేరు పెట్టుకున్నారు. బ్లాక్‌పింక్ అని కాకుండా, పింక్‌బ్లాక్ అంటే మళ్లీ అది బ్లాక్‌కి పింక్ అందాన్ని అంటు కట్టినట్లు. అందుకే బ్లాక్‌ని ముందుకు తీసుకున్నారు. తెలివైన అమ్మాయిలే.'లవ్‌సిక్ గర్ల్స్' ఐదో ట్రాక్. అమ్మాయిల్ని ప్రేమ సతాయింపులు ఎంత జబ్బున పడేస్తాయో చూడండి. 'ప్రేమ మనల్ని వలపన్ని కిటీకీలు లేని గదిలో బంధించింది. ప్రతిసారీ బాధిస్తోంది. గుండెలు పగిలి ఏడ్చేలా చేస్తోంది. చివరికి ఏడుపు కూడా రానంతగా మొద్దుబారుతున్నాం.." అని పాడతారు. 'బెట్ యు వాన్నా', 'క్రేజీ ఓవర్ యు', 'లవ్ టు హేట్ మీ', 'యూ నెవర్ నో' మిగతా నాలుగు ట్రాక్స్. 'ఎక్కడికెళదామో చెప్పు, అన్నీ సర్దుకుని నేనే నీ దగ్గరకు

వచ్చేస్తాను..' (బెట్ యు వాన్నా), 'నువ్వంటే నాకు పిచ్చి. నీ మనసులోనూ నేను ఉన్నానని తెలుసు. అయినా కానీ నువ్వు గీసుకున్న గీతను దాటి రానులే' (క్రేజీ ఓవర్ యు), 'నెగిటివ్ డేస్, నెగిటివ్ నైట్స్.బేబీ యు ఆర్ వేస్టింగ్ ఆల్ యువర్ టైమ్' (లవ్ టు హేట్ మీ), 'నేను ప్రకాశవంతంగా నవ్వుదామని ప్రయత్నించిన రోజు.. చీకటి మరింతగా గాఢమైన నన్ను మింగేయాలని చూస్తుంటుంది ఎందుకనో..' (యూ నెవర్ నో).. అని జెన్నీ, జిసూ, లిసా, రోజ్.. అమ్మాయిలు ఎంతగా ప్రేమిస్తారో, ఆ ప్రేమ వల్ల అంతగా హర్ట్ అవుతూ ఉంటారని 'ది అల్బమ్' ట్రాకులలో పాడతారు. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్' అని చెబుతారు. అందుకే 'బ్లాక్‌పింక్' ఇంతగా హిట్ అయినట్లుంది

మొలకలు తింటే ఇమ్యునిటీ తొందరగా పెరుగుతుంది

- కంటి చూపు సమస్యలకూ మంచిదే

రాత్రి నానబెట్టి తెల్లారాక మూట కట్టి ఉంచాలి. రెండో రోజు తెరిచి చూస్తే మొలకలు వస్తాయి. వీటినిద్దున్నే పెసలు, శెనగలు వంటి మొలకెత్తిన గింజలు తినడం వల్ల చాలా ఉపయోగాలున్నాయి. మొలకెత్తిన గింజల్లో ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, ఫోలేట్, విటమిన్-సి, విటమిన్- కె సరిపడినన్ని ఉంటాయి. మన బాడీకి చాలా అవసరం అయిన యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్ ఉంటాయి.పొద్దున్నే తినడం వల్ల ఎక్కువ ఆకలి వేయదు. దీంతో మధ్యాహ్నం భోజనం తక్కువగా తింటాం. బరువు తగ్గాలనుకున్నవాళ్లకి ఈ మొలకల డైట్ బాగా ఉపయోగ పడుతుంది. డైజేషన్ సమస్యలున్నవాళ్లకిమొలకలు మెడిసిన్‌లా పనిచేస్తాయి. ఇందులో ఇనుము, క్యాల్షియం, జింక్ వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఉండే ఒమెగా-3 ప్యాటీ యాసిడ్లు రక్తనాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. డయాబెటిస్ తో బాధపడుతున్న వాళ్లకి మంచి ఫుడ్. మొలకలు రెగ్యులర్ గా తినటం వల్ల మెదడుకు బ్లడ్ సర్క్యులేషన్ సరిగా ఉంటుంది. డిప్రెషన్ లో ఉన్న వాళ్లు మొలకలను రెగ్యులర్ ఫుడ్ మెనులో చేర్చుకుంటే మంచిది.మొలకల్లో ఇమ్యూనిటీ పవర్ ని పెంచే గుణాలున్నాయి, మొలకల్లోని విటమిన్ సి తెల్ల రక్తకణాలను యాక్టివ్ గా చేస్తుంది.విటమిన్ ఎ కంటిచూపును బాగుచేస్తుంది.కంటి సమస్యలకు మొలకలు తింటే దివ్య ఔషధంలా ఉపయోగపడుతుంది.పచ్చిగా తింటే గ్యాస్ ట్రబుల్ వస్తుందని.. తేన్పులు వస్తున్నాయనుకునే వారు మొలకలను ఉడకబెట్టుకుని కొద్ది కొద్దిగా తినడం బెటర్.ఒక్క మాటలో చెప్పాలంటే మటన్..చేపలు తిన్నంత బలం వస్తుంది.

మీకు తగ్గ బైకేనా?

అందరికీ బండి అవసరమే! కానీ కొనేటప్పుడు కొన్ని విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి. కమ్యూటర్ బైక్‌తో లాంగ్‌టూర్‌కి వెళ్లాలంటే కుదురుతుందా? ఆఫ్‌రోడ్డు కోసమే తయారైన వాటిని తారురోడ్డుపై చక్కర్లు కొట్టిస్తే లాభమేంటి? అందుకే.. టూవీలర్ కొనేముందే ఇవి గమనించాలి.

ఏ రకం?: కమ్యూటర్లు, క్రూజర్లు, స్పోర్ట్ బైక్‌లు, టూరర్‌లు, స్ట్రీట్ బైక్‌లంటూ విపణిలో రకరకాలైనవి అందుబాటులో ఉన్నాయి. బండి కొనేముందే వాటి పనితీరు ఎలా ఉంటుందో తెలుసుకోవాలి. ఎవరికి ఏవి నప్పుతాయో సమాచారం సేకరించాలి.

వాడుకునే సమయం: కొందరు రోజులో ఎక్కువదూరం ప్రయాణిస్తారు. ఇంకొందరు వారానికోసారైనా బండి బయటికి తీయరు. ఇలాంటప్పుడు వాడే సమయానికి అనుగుణంగా ఎంపిక ఉండాలి. అత్యధిక దూరం ప్రయాణించేవారు ఎక్కువ మైలేజీ ఇచ్చే బండికి ఓటేయాలి. తక్కువ తిరిగేవారు మంచి ఫీచర్లు, సౌకర్యాలు చూడాలి. నిర్వహణ ఖర్చులూ లెక్కేయాలి.లి ఇంజిన్ ఏది?: 100సీసీ నుంచి 500సీసీ ద్విచక్రవాహనాలు అందుబాటులో ఉన్నాయి. మంచి పికప్ కావాలంటే ఎక్కువ సీసీవి ఎంచుకోవాలి. మైలేజీ ముఖ్యం అనుకుంటే తక్కువ వాటితో వెళ్లిపోవచ్చు.

శరీరానికి తగ్గట్టు: ఆరడుగుల ఆజానుబాహుడు వంద సీసీ కమ్యూటర్ బైక్ మీద కూర్చుంటే బాగుండదు. బక్కపల్చని కుర్రాడు భారీ టూవీలర్ నడిపితే నప్పదు. సౌకర్యవంతంగానూ ఉండవు. బండి కొనేటప్పుడు పర్సనాలిటీకి తగ్గవి ఎంచుకోవడం ముఖ్యం.

కొత్తదా, పాతదా?: ద్విచక్రవాహనం కొనడం ఎవరికైనా మరపురాని విషయమే. కొత్తది కొనాలా? పాతది తీసుకోవాలా? అనేదే మొదటి సందేహం. బ్రాండ్ న్యూ అయితే రైడింగ్ సాఫీగా సాగిపోతుంది. చాలా ఫ్లస్‌పాయింట్లు ఉంటాయి. ధర కూడా ఎక్కువే. భరించగలిగే స్తోమత లేకపోతే మంచి కండిషన్‌లో ఉన్న పాతది ఎంపిక చేసుకోవాలి.లి సర్వీస్ సంగతి: కొన్ని బ్రాండ్లు స్టైలిష్‌గా ఉంటాయి. రైడింగ్ బాగుంటుంది. సర్వీసింగ్ సెంటర్లు తక్కువ. విడిభాగాలు మార్కెట్లో అంత తేలిగ్గా దొరకవు. వీటినీ పరిగణనలోకి తీసుకోవాలి.

ఇవి తింటున్నారా? అయితే మీ లివర్ జాగ్రత్త!



'తినేది మీరు.. తాగేది మీరు'.. 'అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేలు' ఇవి సామెతలు మాత్రమే కాదు.. అక్షర సత్యాలు. సరైన ఆహార నియమాలు పాటించకపోతే తర్వాత చాలా బాధ పడాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కాలేయంలో కొవ్వు శాతం పెరిగిపోవడాన్ని ఫ్యాటీ లివర్ అంటారు. ఫలితంగా కాలేయం పనితీరు మందగిస్తుంది. కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే దీనిని నియంత్రించవచ్చు.

మద్యం : ఫ్యాటీ లివర్, కాలేయ సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం మద్యం సేవించడం. ఎక్కువ మోతాదులో మద్యం తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఇది తీవ్రమైన దుష్పరిణామాలకు దారితీస్తుంది. మితంగా మద్యం సేవించడం మంచిదేనని కొందరు చెప్పినా, దానికి దూరంగా ఉండటమే ఉత్తమం.

తీపి పదార్థాలు : చక్కెరతో తయారు చేసిన పిండి పదార్థాలను ఎక్కువగా తింటే ఊబకాయం వస్తుంది. అలాగే రక్తంలో చక్కెర శాతం ఎక్కువైతే శరీరం, కాలేయంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. భయంకరమైన డయాబెటిస్ బారిన పడతారు. మీ తీపి కోరికలను పండ్ల రూపంలో ఆస్వాదించండి. చక్కెరతో తయారు చేసే పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండండి.

వేయించిన పదార్థాలు : మసాలాలతో వేయించిన ఆహారంలో కొవ్వు, కేలరీలు అధికంగా ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. వీటికి ప్రత్యామ్నాయంగా కాల్చిన, ఉడకబెట్టిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది.

ఉప్పు : ఉప్పును ఎక్కువగా వినియోగిస్తే రక్తపోటు పెరగడంతో పాటు, కాలేయం పనితీరు దెబ్బతింటుంది. రోజుకు 1500 మిల్లీ గ్రాములకు మించి ఉప్పు తీసుకోవడంతో వృద్ధులకు రక్తపోటు, కాలేయం, గుండె సంబంధిత సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మొదట్లో ఉప్పును తక్కువగా వాడటం ఇబ్బందికరంగా ఉన్నా.. తరువాత అలవాటైపోతుంది.

పాలిష్ బియ్యం : నాణ్యంగా కనపడటానికి

చాలామంది వ్యాపారులు ముడి బియ్యాన్ని అనేక సార్లు పాలిష్ చేస్తారు. దీంతో బియ్యంపైన ఉండే ఫైబర్ పోతుంది. ఇటువంటి బియ్యంతో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది కాదు. ఇది జీర్ణమైనప్పుడు రక్తంలో చక్కెర లవణాలు అమాంతం పెరిగిపోతాయి.

సోడా, పళ్ల రసాలు : సోడా, పళ్ల రసాలలో శుద్ధి చేసిన చక్కెర, ఫ్రక్టోజ్ ఉండవు. ఇవి కాలేయ సంబంధిత వ్యాధులకు కారణమవుతాయి. దీనికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లను తీసుకోవడం మంచిది. అలాగే వంద శాతం పండ్లు, స్వచ్ఛమైన నీటితో తయారు చేసిన రసాలను



తీసుకోవచ్చు. నిమ్మరసం ఆరోగ్యానికి మంచిది.

ఫాస్ట్ ఫుడ్ : వీటిని త్వరగా తయారు చేసుకోవచ్చు. మరింత రుచిగా కూడా ఉంటాయి. అయినప్పటికీ వీటి కారణంగా శరీరంలో కేలరీలు, కొవ్వు శాతం పెరిగిపోతుంది. గుండె, కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

రాజ్మా రైస్

కావాల్సిన పదార్థాలు : రాజ్మా గింజలు : ఒక కప్పు, బియ్యం : మూడు కప్పులు, తరిగిన క్యాబేజీ, క్యాప్సికమ్ : ఒక్కో కప్పు చొప్పున, పచ్చి మిర్చి : ఆరు, జీలకర్ర : అర టీ స్పూన్,ఆవాలు : పావు టీ స్పూన్, తరిగిన కొత్తిమీర : అర కప్పు, కరివేపాకు : రెండు రెమ్మలు, నిమ్మరసం : ఒక టీ స్పూన్, నూనె : రెండు టేబుల్ స్పూన్లుపసుపు : చిటికెడు, అజినోమోటో : చిటికెడుఉప్పు : తగినంత తయారు చేసే విధానం: రాజ్మా గింజలను ఒకరోజు ముందుగానే నానబెట్టుకోవాలి. మరుసటి రోజు ఆ గింజలను శుభ్రంగా కడిగి కుక్కర్లో నీళ్లు, కొద్దిగా ఉప్పు వేసి ఉడికించుకోవాలి. బియ్యాన్ని కూడా పావుగంట సేపు నానబెట్టుకొని, కొద్దిగా ఉప్పువేసి అన్నం వండుకోవాలి. బియ్యం ఉడుకుతుండగానే పావు టీస్పూన్ నూనె వేస్తే, అన్నం పొడిగా వస్తుంది. ఆ తర్వాత ఒక మందపాటి మూకుడు తీసుకొని, నూనెపోసి వేడి చేసుకోవాలి. అందులో తరిగిన మిర్చి, జీలకర్ర, ఆవాలు, పసుపు, కరివేపాకు, తరిగిన క్యాబేజీ, క్యాప్సికమ్, అజినోమోటో వేసుకొని కాసేపు వేయించాలి. ఆ తర్వాత ఉడకబెట్టిన రాజ్మా గింజలు, కాస్తంత ఉప్పువేసి బాగా కలపాలి. మూకుడుపై మూతపెట్టి, సన్నని మంటమీద నాలుగైదు నిమిషాలపాటు ఉడకనివ్వాలి. ఆ తర్వాత ఉడికించి పెట్టుకున్న అన్నం అందులో వేసి, బాగా కలుపుకోవాలి. చివరగా నిమ్మరసం, కొత్తిమీర వేసి మరోసారి కలుపుకొని దించేయాలి. అంతే, నోరూరించే రాజ్మా రైస్ రెడీ!

పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలివే..!

హైదరాబాద్ : చిన్నారులకు సహజంగానే రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అందుకనే వారికి త్వరగా వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా ఈ సీజన్‌లో దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. అయితే మన ఇంట్లో ఉండే సహజ సిద్ధమైన పదార్థాలను వారికి రోజూ తినిపిస్తే చాలు.. దాంతో వారి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. మరి ఆ పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!

1. పెరుగు : చిన్నారులకు నిత్యం పెరుగును కచ్చితంగా తినిపించాలి. దీంతో వారి శరీరంలో ఉండే చెడు బాక్టీరియా నశిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. పెరుగులో ఉండే కాల్షియం పిల్లల ఎముకలను దృఢంగా చేస్తుంది.

2. నిమ్మజాతి పండ్లు : నిమ్మజాతికి చెందిన నారింజ, బత్తాయి తదితర పండ్లను చిన్నారులకు ఇవ్వడం వల్ల వాటిలో ఉండే విటమిన్ సి పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దగ్గు, జలుబు, జ్వరం వంటి శ్వాసకోశ వ్యాధులను రాకుండా చూస్తుంది.

3. నట్స్ : పిల్లలకు రోజూ జీడిపప్పు, బాదం, పిస్తాపప్పు తదితర నట్స్‌ను తినిపించడం వల్ల వాటిలో ఉండే పోషకాలు వారిలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే పిల్లలు బలంగా తయారవుతారు. వారికి సంపూర్ణ పోషణ లభిస్తుంది. అనారోగ్యాలు రాకుండా ఉంటాయి.

4. క్యారెట్లు : పిల్లలకు విటమిన్ ఎ, జింక్ సమృద్ధిగా లభించాలంటే వారికి నిత్యం క్యారెట్లను తినిపించాలి. వీటితో కంటి చూపు మెరుగు పడుతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి.

కాంగ్రెస్‌ది అంతా ప్రచార ఆర్భాటమేనా.?

కాంగ్రెస్ లో చేరారు. దానం నాగేందర్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం కోసం చేరారు. ఒక వేళ ఓడిపోతే ఆయనకు మంత్రి పదవి ఇస్తారమని ఆఫర్ ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. కడియం శ్రీహరి కూడా పార్టీలో చేరారు. ఆయన కుమార్తెకు లోక్ సభ టిక్కెట్ ఖరారు చేశారు. అలాగే ఖమ్మం జిల్లాకు చెందిన ఏకైక బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ గురవు. అందుకే ఆయన ఫలితాలు వచ్చిన రోజునే కాంగ్రెస్ పార్టీ క్యాంపులో కనిపించారు. రపఆయన చేరికపై పెద్దగా ఎవరూ ఆశ్చర్యపోలేదు.

చేరుతామన్నవారు కూడా సమయం కావాలంటున్నారు

ఇటీవల తుక్కుగూడలో నిర్వహించిన బహిరంగసభలోనే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం చేశారు. ఓ పదహారు మంది ఎమ్మెల్యేల పేర్లు ప్రచారంలోకి వచ్చారు. దాదాపుగా అందరూ ఖండించారు. ఎవరూ పార్టీలో చేరలేదు కూడా. నిజానికి చేరుతారని కాంగ్రెస్ పార్టీ కూడా ప్రకటించలేదు. తాజాగా కేసీఆర్ తమతో ఇరవై మంది ఎమ్మెల్యేల టచ్‌లో ఉన్నారని ప్రకటించగానే ఓ ఎమ్మెల్యేను అయినా పార్టీలో చేర్చుకుని షాకివ్వాలనుకన్నారు. ప్రకాష్ గౌడ్ చేరేందుకు సిద్ధమైనా ఆయన ఆగిపోయారు. ఇలాంటి వారు చాలా మంది ఉన్నారని పార్టీలో చేరేందుకు సమయం కావాలని అడుగుతున్నారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాల కోసమే

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఫలితాల ఆధారంగానే చేరికలు ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ పది స్థానాల వరకూ గెల్చుకుంటే ఆ పార్టీకి తిరుగు ఉండదు. బీజేపీ మెజార్టీ స్థానాలను దక్కించుకుంటే రాజకీయం అంతా మారిపోతుందన్న అంచనాలు ఉన్నాయి. బీజేపీకి పరోక్షంగా సాయం చేసేందుకు బీఆర్ఎస్ రెడీ అయిందని చెబుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడే కాంగ్రెస్ పార్టీలో చేరితే తర్వాత సమస్యలు వస్తాయని పరిస్తితుల్ని బట్టి నిర్ణయాలు తీసుకుందామన్న ఆలోచనలో ఇతర ఎమ్మెల్యేలు ఉన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ ప్రభుత్వం స్థిరంగా ఉంటుదనుకుంటే పోలోమంటూ ఎమ్మెల్యేలు చేరిపోడం ఖాయం అనుకోవచ్చు. బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ లోక్ సభ సీట్లు గెల్చుకోవడం అసాధ్యమని అందరూ నమ్ముతున్నారు. ఆ పార్టీ నేతలు కూడా నమ్మకంగా లేరు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ ఉపేక్షించదని అనుకుంటున్నారు. కేసీఆర్ కూడా అదే చెబుతున్నారు. కానీ అదంతా మైండ్ గేమ్ రాజకీయమని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పది కన్నా తక్కువ సీట్లు వచ్చే అవకాశమే లేదని కాంగ్రెస్ నేతలు నమ్ముతున్నారు.

బీఆర్ఎస్‌లోనూ సైలెంట్, ఎమ్మెల్యేలకు కష్టమే

కాంగ్రెస్ లో చేరేందుకు అంత ఆసక్తి చూపించకపోయినా బీఆర్ఎస్ లో మాత్రం ఎవరూ యాక్టివ్ గా ఉండం లేదు. పార్టీలో ఉన్నామంటే ఉన్నామన్నట్లుగా సమావేశాలుక హాజరవుతున్నారు కానీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో అంత యాక్టివ్ గా కనిపించడం లేదు. పైగా కాంగ్రెస్ అభ్యర్థులకు కొన్ని చోట్ల, బీజేపీ అభ్యర్థులకు కొన్ని చోట్ల సహకరిస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి దగ్గరగానే ఉంటున్నారు. సుధీర్ రెడ్డి లాంటి వారి సంగతి చెప్పాల్సిన పని లేదు. రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వక భేటీలకు హాజరై తమకు ఉన్న సమస్యలను పరిష్కరించుకున్నారు కానీ పార్టీ మారే ఆలోచన చేస్తున్నారో లేదో స్పష్టత లేదు. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చే ఫలితాలను బట్టే తర్వాత రాజకీయం ఉంటుందని భావిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తమ ఓటు బ్యాంక్ ను కూడా నిలుపుకోవడానికి కష్టపడితే అప్పుడు మిగిలిన ఎమ్మెల్యేల తమ దారి తాము చూసుకునే అవకాశం ఉంది. అయితే వారి చాయిస్ కాంగ్రెస్ నా బీజేపీనా అన్నది కూడా ఎన్నికల్లో వచ్చే ఫలితాలను బట్టే ఉండవచ్చు.

నా భర్తను జైల్లోనే చంపాలనుకుంటున్నారు

లను ఈడీ అరెస్టు చేయడంపై సునీత మండిపడ్డారు. నేరం రుజువు కాకుండానే వాళ్లను జైల్లో పెట్టారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానిది నియంతృత్వమేనని అన్నారు. మంచి విద్య, ఆరోగ్య వసతులు కల్పించడమే తన భర్త కేజ్రీవాల్ చేసిన తప్పిదమా? అని ప్రశ్నించారు. ప్రజల కోసం కేజ్రీవాల్ తన ప్రాణాలను పణంగా పెట్టారన్నారు. ఐఆర్ఎస్ అధికారి అయిన కేజ్రీవాల్ ప్రజా సేవ కోసం ముందుకు వచ్చారని సునీత తెలిపారు. కాగా, ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న విషయం తెలిసిందే. ఇది ఇలావుండగా, ఇండియా కూటమి రాంచీలో నిర్వహించిన బహిరంగ సభలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. జైల్లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, హేమంత్ సోరెన్ ల కోసం సభా వేదికపై ప్రత్యేకంగా ఖాళీ కుర్చీలు ఉంచారు. సభా వేదిక ఆవరణలో ఈ ఇద్దరు నేతల భారీ కటౌట్లను ఏర్పాటుచేశారు.

బీఆర్ఎస్‌కు ఒక్క సీటు ఇచ్చినా..అది మోదీ ఖాతానే

ఎన్నో పోరాటాలకు స్ఫూర్తిని ఇచ్చిన గడ్డ, భువనగిరి కోట, కాంగ్రెస్ కు కంచు కోట అని చెప్పుకొచ్చారు. తనతో పాటు ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఎవరికైనా ఉందంటే అది మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికేనని, సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం రోజున కోమటిరెడ్డి బ్రదర్స్‌తో కలిసి భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసి కార్యకర్తల్లో జోష్ నింపారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిజమైన పోరాట యోధుడంటూ ఆకాశానికెత్తేశారు. తెలంగాణ కోసం తెగించి, సొంత పార్టీని సైతం ఎదురించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌లా నకిలీ ఉద్యమం నడిపించలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదులుకున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని కోమటిరెడ్డి సోదరులు ఇద్దరూ అధిష్ఠానాన్ని ఒప్పించి మొత్తానికి సాధించారంటూ పొగడ్తల వర్షం కురిపించారు. ఈ సందర్భంలోనే తనతో పాటు తెలంగాణకు ముఖ్యమంత్రి అయ్యే అన్ని అర్హతలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఉన్నాయంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు రేవంత్ రెడ్డి. ఈ విషయాన్ని తాను మనస్ఫూర్తిగా చెప్తున్నానన్నారు. అయితే ప్రత్యేక సందర్భంలో పార్టీ నిర్ణయంతో తనకు ఈ ముఖ్యమంత్రి పదవి ఇచ్చారంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ముఖ్యమంత్రి పదవిని తాను ఓ బాధ్యతగా మాత్రమే చూశానని ఏ ఒక్క క్షణం కూడా అహంకారంతో సీఎం సీట్లో కూర్చోలేదని వివరించారు రేవంత్ రెడ్డి. అదే బాధ్యతతో రోజుకు 18 గంటలు పనిచేసి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు.మరోవైపు బీఆర్ఎస్‌కు ఒక్క సీటు ఇచ్చినా అది నరేంద్ర మోదీ ఖాతాలోకే వెళుందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మోదీతో, బీజేపీతో కేసీఆర్ ఏనాడూ పోరాటం చేయలేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగుపడలేదని దుయ్యబట్టారు రేవంత్ రెడ్డి. అంతకుముందు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్నదమ్ములిద్దరం చెరో భుజంగా ఉన్నామంటూ చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డికి కోమటిరెడ్డి సోదరులు తోడైతే ఎవరూ తట్టుకోలేరని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో అప్పుల పాలైన తెలంగాణను తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. భువనగిరి పార్లమెంట్ సీటును గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించే బాధ్యత తనదేనని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు.

రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం..

సంకల్పంతో ముందుకెళ్లండి

శ్రీకాకుళం జిల్లా నుండి మొదలు పెట్టి వరుసగా జిల్లాల వారీగా అభ్యర్థులకు బీ ఫారాలు తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ "బీ ఫారాలు తీసుకున్న ప్రతి అభ్యర్థీ గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి. ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకే అభ్యర్థులను ఎంపిక చేశాం. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలన్నదే మన నినాదం. 3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి ఓటు బదిలీ జరగాలి. కొందరు వైసీపీలో సీటు ఇస్తానన్నా తీసుకోకుండా బయటకు వచ్చారు. వైసీపీ నుంచి మంచి వాళ్లను మాత్రమే టీడీపీలోకి తీసుకుని నేను సీట్లు ఇచ్చా. పార్టీలో కొత్తగా చేరిన వారు పార్టీ లైన్ ప్రకారం నడుచుకోవాలి. ఎన్నికలకు ఇక 22 రోజుల సమయమే ఉంది ప్రచారానికి 20 రోజులే ఉంది. ఈ 20 రోజులు మీకు ఎంతో కీలకం. నేను ఇప్పటికే 40కి పైగా ప్రజాగళం సభలు నిర్వహించాను. పలు సభలు పవన్ కళ్యాణ్ తోనూ కలిసి నిర్వహించాను.రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం ప్రతి ఒక్కరూ సంకల్పంతో ముందుకెళ్లండి. లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు చెప్పడంలో జగన్ నేర్పరి. ప్రతిసారీ సానుభూతితో గెలవాలని చూస్తున్నాడు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు రూ.43 వేల కోట్లు అక్రమంగా సంపాదించారని సీబీఐ నిర్ధారిస్తే దాన్ని నిరూపించుకోకుండా తనపై అక్రమ కేసులు పెట్టారని ప్రచారం చేసుకున్నాడు. జగన్ బస్సుయాత్రలో వాళ్లే కరెంట్ తీసేసుకున్నారు చీకట్లో నేను దాడి చేయించానని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఘటన జరిగిన కొద్ది క్షణాలకే ప్లకార్డులు పట్టుకుని వచ్చి ధర్నాలు చేశారు. ఇందులో బొండా ఉమా ప్రమేయం ఉందని రాయి విసిరిన వ్యక్తితో చెప్పించేలా కుట్రలు చేస్తున్నారు.పెన్షన్ల పంపిణీకి నిధుల్లేకుండా చేశారు కానీ, వాలంటీర్లతో పంపిణీ చేయొద్దనడంతో పెన్షన్లు ఆగిపోయాయని విష ప్రచారం చేశారు. జగనే అందరినీ అంతం చేయడానికి ప్రయత్నిస్తూ తనను అంతం చేయడానికి వస్తున్నారని ఎదుటివారిపై బురదజల్లుతున్నారు. అమరావతి, పోలవరంను విధ్వంసం చేశాడు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నాడు. కేడర్ తో ప్రతి అభ్యర్థీ అనుసంధానం కావాలి. అన్ని వర్గాల్లో జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది మళ్లీ రాష్ట్రంలో మంచి రోజులు రాబోతున్నాయని ప్రజలకు తెలియజేయండి" అని చంద్రబాబు టీడీపీ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.

జాన్సన్ బేబీ పౌడర్‌లో కేన్సర్ కారకాలు

అనంతరం ఆమెకు తీర్పు అనుకూలంగా వచ్చింది. అయితే, తీర్పు వెలువడటానికి ముందే ఆమె 2020లో కేన్సర్‌తో చనిపోయారు. తాజాగా, తీర్పు వెలువరించిన కోర్టు బాధిత కుటుంబానికి జాన్సన్ సంస్థ పరిహారం చెల్లించాలని ఆదేశించింది. మెసోథెలిమా అనే అరుదైన కేన్సర్‌తో 2020లో థెరిసా గ్రెసియా మృతి చెందారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు జాన్సన్ అండ్ జాన్సన్, కెన్‌వ్యూ సంస్థలపై కేసు వేశారు. ఈ సంస్థలు విక్రయించే టాల్కర్ టాల్కమ్ పౌడర్‌లో ప్రమాదకర ఆస్బెస్టాస్ (రాతినార) ఉందని ఆరోపించారు. ఈ అవశేషాల వల్లే థెరిసా కేన్సర్ బారినపడ్డారని పేర్కొన్నారు. మెసోథెలిమా చాలా అరుదైన కేన్సర్ ఊపిరితిత్తులు లేదా పొత్తికడుపులోని పొరల్లో ఈ కణాలు పెరుగుతాయి. రాతినారను ఎక్కువగా తాకినప్పుడు, ఆ దుమ్ముని పీల్చినప్పుడో శరీరంలోకి చేరి కేన్సర్‌గా మారుతుంది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు థెరిసా మృతికి కెన్‌వ్యూ 70%, జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థ 30 శాతం కారణమని స్పష్టం చేసింది. అయితే...జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థ మాత్రం తాము తయారు చేస్తున్న టాల్కమ్ పౌడర్‌లో ఎటువంటి కేన్సర్ కారకాలు లేవని వాదిస్తోంది. దాదాపు వందేళ్లుగా తమ ఉత్పత్తిని సరైన విధంగానే బ్రాండింగ్ చేసుకుంటున్నట్టు వివరించింది. ఇక, కెన్‌వ్యూ సైతం తమ టాల్కమ్ పౌడర్‌ని ఇకపై తయారు చేయమని గత నెలలో వెల్లడించింది.కోర్టు తీర్పుపై కెన్‌వ్యూ ప్రతినిధి మెలిస్సా విట్‌ను సంప్రదించగా.. ఆమె తక్షణమే స్పందించలేదు. అయితే, జాన్సన్ అండ్ జాన్సన్ అంతర్గత లిటిగేషన్ విభాగం చీఫ్ ఎరిక్ హాస్ మాట్లాడుతూ.. జ్యూరీ తీర్పుపై అప్పీల్ చేస్తామని తెలిపారు. ఎటువంటి ఆధారం లేని ఈ తీర్పును సవాల్ చేస్తామని పేర్కొన్నారు. మరోవైపు, అమెరికా, కెనడాలు 2020లో జాన్సన్ అండ్ జాన్సన్ బేబీ పౌడర్ అమ్మకాలను నిలిపివేశాయి. గత దశాబ్ద కాలంలో ఆ సంస్థ పౌడర్ అమ్మకాలపై వేలాది మంది భద్రతా వ్యాజ్యాలను కోర్టుల్లో దాఖలు చేశారు ఏకంగా 38 వేలకుపైగా వ్యాజ్యాలు కోర్టుల్లో ఉన్నాయి. ఇక, తమ ఉత్పత్తి విక్రయాలను గతేడాది జాన్సన్ సంస్థ నిలిపివేసిన విషయం తెలిసిందే.

ఇక.. నో వాటర్ ప్రాబ్లెమ్

ఈ నేపథ్యంలో ఒక్కప్పుడు ట్యాంకర్‌కు రూ.500 మాత్రమే ఉండగా ఇప్పుడు ప్రైవేటు వాటర్ ట్యాంకర్లు రూ.1000 నుంచి రూ.1400 వసూలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే, నీటి సమస్యపై హైదరాబాద్ జలమండలి దృష్టి సారించింది. నీటి సమస్యలు తీర్చేలా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు నాగార్జునసాగర్ నుంచి రోజుకు 270 మిలియన్ గ్యాలన్స్ నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ నీటిని మొదటగా అక్కంపల్లి రిజర్వాయర్‌కు తరలించి అక్కడి నుంచి కొదండాపూర్ నీటి శుద్ధి కేంద్రం నుంచి నగరానికి నీళ్లు వస్తాయని చెబుతున్నారు. అయితే నాగార్జునసాగర్ నీటిమట్టం రోజు రోజుకు తగ్గుతుండటంతో అధికారులు నీళ్లు ఉన్న చోట పంపింగ్ చేయాలని నిర్ణయించారు.ఈ క్రమంలోనే పుట్టంగండి వద్ద నీటిని పంపింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. అంతాకలిపి రోజుకు 500 మిలియన్ గ్యాలన్స్ సరఫరా చేయనున్నట్టు అధికారులు చెప్తున్నారు. మే 15 నుంచి అత్యవసర పంపింగ్ ప్రారంభించే అవకాశం కూడా ఉందని చెప్తున్నారు. ప్రస్తుతానికి హైదరాబాద్‌వాసుల అవసరానికి సరిపడా నీళ్లు అందుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు రిజర్వాయర్లలో నీళ్లు ఉన్నాయని.. అవసరమైతే అక్కడి నుంచి కూడా నీటి సరఫరా పెంచుతామని అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో జూన్ ఆఖరు నాటికి నగరంలో నీటి సమస్య రాకపోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

కీలక నేతలకు జగన్ పిలుపు

కనిపిస్తోంది. రైతు రుణమాఫీ కోసం జగన్ పైన పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. 2019 ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలను అమలు చేసామని జగన్ ప్రతీ సభలో చెబుతున్నారు. చెసేదే చెబుతామని చెబితే చేస్తామని జగన్ స్పష్టం చేసారు. గత ఎన్నికల సమయంలో చెప్పిన డ్వాక్రా సంఘాల రుణ మాఫీ అమలు చేసారు. దీంతో ఈ సారి రైతులు, మహిళల కోసం జగన్ ఏం ప్రకటిస్తారనేది కీలకంగా మారుతోంది.

రుణమాఫీ ఉండేనా

టీడీపీ ఇప్పటికే సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించింది. మరిన్ని హామీలతో మేనిఫెస్టో ప్రకటనకు మూడు పార్టీల నేతలు కసరత్తు చేస్తున్నారు. జగన్ మేనిఫెస్టో ప్రకటిస్తే మరింత మెరుగైన హామీ లతో ముందుకు వెళ్లాలనేది కూటమి వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, జగన్ రైతు రుణమాఫీ ప్రకటిస్తారా, రైతు భరోసా మరింత పెంచుతారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. మహిళల కోసం కొత్త నిర్ణయాలు పార్టీ మేనిఫెస్టోలో ఉంటాయని వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు. జగన్ రైతు రుణమాఫీకి అనుకూలంగా నిర్ణయం ఉంటుందనే అంచనాలు పార్టీలో వ్యక్తం అవుతున్నాయి. దీంతో, రుణమాఫీ పైన జగన్ ప్రకటన చేస్తే ఎన్నికల్లో గేమ్ ఛేంజర్ గా మారే అవకాశం కనిపిస్తోంది.

బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ మోసం

గుర్తు చేశారు. అంతకముందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం తాడూరులో బండి సంజయ్ పర్యటించారు. కాలిపోయిన తాటి చెట్లను పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. గౌడన్నల ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న పేరును జనగామ జిల్లాకు పెడతామని ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పారని మండిపడ్డారు. పార్టీలు, కులాలకు అతీతంగా జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పేరు పెడితే హర్షిస్తామని, అయినా ఆ పని ఎందుకు చేయడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు.తమ కార్యకర్తలు రాముని గుడి కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. తెలంగాణలో రామ రాజ్యం రావాలని చెప్పారు. రాముని పేరు చెప్పి ఉంటాం కానీ ఓట్ల కోసం మాత్రం కాదు, భక్తితో చెప్పి ఉంటాం. మేము రాముని పేరు చెప్పుకుని రాజకీయాలు చేయడం లేదు. కానీ అవతలివారు రాముని పేరు చెప్పగానే భయపడుతున్నారని బండిసంజయ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ ఎవరి అకౌంట్‌లో అయినా 2500 రుపాయలు పడ్డాయా? ఆరు గ్యారంటీలు అనగానే ఓట్లన్నీ అటే వేశారు. ఇళ్లు కట్టుకోడానికి రూ.5లక్షలు ఇస్తామన్నారు. ప్రజల దగ్గరి నుంచి గుంజుకోకపోతే చాలు అంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్వాళ్లు కేసులు పెట్టింది మా పైన, జైలుకు వెళ్లింది మేము. కానీ, మీరు ఓట్లు వేసింది మాత్రం కాంగ్రెస్వాళ్లకు అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం ఆ తప్పు చేయవద్దన్నారు.

కొలెస్ట్రాల్ వడ : హాస్టల్ వడ అంటే ఈ మాత్రం ఆయిల్ ఉండాల..!

హాస్టల్ భోజనం అంటే చాలా మంది భయపడుతుంటారు. ఇక ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకునే వారికి హాస్టల్ ఫుడ్‌లో పరిమిత ఆప్షన్స్ అందుబాటులో ఉంటాయి. ఇక ఓ హాస్టల్‌లో ఇవే పరిస్థితులపై ఇన్‌స్టాగ్రాం యూజర్ ఓ వీడియోను షేర్ చేశారు. తమ హాస్టల్ మెస్‌లో సౌతిండియన్ టేస్టీ వడ సర్వ్ చేసిన తీరుకు సంబంధించిన వీడియోను సుగంధ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. నెట్టింట వైరల్‌గా మారిన ఆ వీడియోలో డీప్ ఫ్రై చేసిన వడ, కోకోనట్ చట్నీ, సాంబార్ కనిపిస్తాయి. ఈ క్లిప్‌లో సుగంధ్ సాంబార్‌లో మునిగిన వడను తన చేతితో గట్టిగా నొక్కుతుంటే అందులోంచి ఆయిల్ బయటికి వస్తుండటం చూడొచ్చు. వీడియోపై హాస్టల్ ఫుడ్ అని టెక్ట్స్ కనిపిస్తుంది. ఈ వీడియోకు పై హాస్టల్ వడై అని సుగంధ్ క్యాప్షన్ ఇచ్చారు.ఈ వీడియోకు ఇప్పటివరకూ ఏకంగా 3.7 కోట్ల వ్యూస్ రాగా పెద్దసంఖ్యలో నెటిజన్లు కామెంట్స్ చేశారు. మా కంపెనీ ఫుడ్‌తో కూడా ఇదే సమస్యని ఓ యూజర్ కామెంట్ చేయగా, హార్ట్ అటాక్ నుంచి 99 మిస్డ్ కాల్స్ అని మరో యూజర్ కామెంట్ చేశారు. ప్రపంచంలో అత్యంత ప్రమాదకర ఫుడ్ అని మరికొందరు రాసుకొచ్చారు. ఒక నెలరోజుల పాటు వడ నుంచి ఇలాగే ఆయిల్ తీస్తే మీ రూంలో ఆయిల్ ఫ్యాక్టరీ నుంచి రేషన్స్ కూడా ఇవ్వచ్చని మరో యూజర్ కామెంట్ చేశారు. ఇక మరికొందరు కొలెస్ట్రాల్ వడ అని రాసుకొచ్చారు. మీ ఆయిల్‌లో వడ ఉందని మరొక యూజర్ జోక్ చేశారు.

బాబూ సజ్జలా.. నా సంగతి నీకు తెలియదు

చేశారు."నేను బయటికి వస్తే ఆయనకు చెందిన చాలా కుక్కలు బయటికి వస్తాయి. వాళ్ల ధైర్యం ఏమిటంటే పవన్ కల్యాణ్ మా సామాజిక వర్గం వాడు కాబట్టి మేం ఏదైనా అనొచ్చు అనుకుంటున్నారు. ఇలాంటి పిచ్చివాగుడు వాగితే తన్ని తగలేస్తాను ఒక్కొక్కడ్ని. మేము మేము కాపులం, మేము మేము డాష్ డాష్ అంటే, పట్టకారు పెట్టి నాలుక బయటికి లాగుతా. పోనీలే అని చాలాసార్లు వదిలేస్తుంటా పిచ్చి మాటలు మాట్లాడకండి. సజ్జల గారు చిరంజీవి గురించి మాట్లాడుతున్నారు ఎన్డీయే కూటమికి ఏపీలో వెన్నుదన్నుగా నిలిచే స్థాయికి పవన్ కల్యాణ్ ఎదిగాడంటే అది చిరంజీవి పుణ్యమే. చిరంజీవి స్థాయి వ్యక్తిని పట్టుకుని, ఎంతమంది వచ్చినా ఏమీ చేయలేరని సజ్జల అంటున్నారు. సజ్జలకు ఒకటే చెబుతున్నా మీ అందరికీ డబ్బులు ఎక్కువైపోయాయి, అధికారం ఎక్కువైపోయింది, నోటికి ఏదొస్తే అది మాట్లాడడం అలవాటైపోయింది. సూపర్ స్టార్ రజనీకాంత్ వచ్చి చంద్రబాబుకు విషెస్ చెబితే ఆయన్ను కూడా తిట్టేస్తారు వీళ్లు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు బాగున్నాయని చిరంజీవి గారు చెప్పినంతవరకు ఆయన మంచివాడే. కానీ ఇవాళ చిరంజీవి జనసేన పార్టీకి రూ.5 కోట్ల విరాళం ఇచ్చి, కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వండని పిలుపు ఇవ్వగానే చెడ్డవారై పోయారా?

వాళ్లెంతమంది వచ్చినా మేం సింహాలం సింగిల్ గా వస్తాం అంటున్నారు ఎప్పుడైనా మీ ముఖాలు ఒక్కసారి అద్దంలో చూసుకున్నారా సింహాల్లా ఉన్నారా మీరు? మీరు గుంటనక్కల సమూహంలా ఉన్నారు తప్ప, మీరా సింహాలు? గుంటనక్కలూ, తోడేళ్లు, ముళ్ల పందులూ కలిసి వస్తే, సింహంలా సింగిల్ గా ఎదుర్కొంటాం అని అంటున్నారు, బాబూ సజ్జల రామకృష్ణారెడ్డీ నా సంగతి నీకు తెలియదు. జగన్ కు కూడా నేను ప్రతి రోజూ చెబుతున్నా నువ్వు కులాలను విడగొట్టి బాగుపడలేవు. నువ్వు కులాలను విడగొట్టే కొద్దీ నేను కులాలను ఏకం చేస్తాను" అంటూ వార్నింగ్ ఇచ్చారు. పదేళ్ల పాటు అనేక ఎత్తుపల్లాలను ఎదుర్కొన్న జనసేన ఇవాళ బలమైన పార్టీగా ఎన్నికల్లో నిలిచిందని పవన్ కల్యాణ్ అన్నారు. జగన్ వంటి నియంతను ఎదుర్కొనాలంటే ఎంతో బలం, తెగువ కావాలని అభిప్రాయపడ్డారు. తమ కుటుంబం నరసాపురం వంటి చిన్న ప్రాంతం నుంచి వచ్చిందని, సగటు మనిషి తాలూకు ఆవేదన తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో, తాను ఎంతో శ్రమించి, పెద్దలందరితో చర్చలు జరిపి కూటమిని తీసుకువచ్చానని పవన్ కల్యాణ్ వివరించారు. ఎందుకంటే జగన్ పాలనలో నాశనమైన రాష్ట్రాన్ని తిరిగి బాగు చేసుకోవాలంటే కేంద్రం సహకారం ఎంతో అవసరం అని, అందుకే మోదీ, అమిత్ షాలతో మాట్లాడి మనం కలిసి పనిచేయాలని వారిని కోరానని వెల్లడించారు. యువత భవిష్యత్తు కోసమే తాను చొరవ తీసుకున్నానని చెప్పారు. ప్రతి చేతికి పని, ప్రతి చేనుకు నీరు, ఇదే జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి లక్ష్యం అని పవన్ స్పష్టం చేశారు. నదుల అనుసంధానం ద్వారా నీటి కొరత లేకుండా చూస్తామని, సాధ్యమైనంత త్వరగా పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రతి చేతికి పని అందించేలా కృషి చేస్తామని అన్నారు. మూడు ఉచిత సిలిండర్ల హామీని తాము గత ఎన్నికల సమయంలోనే ఇచ్చామని, ఇప్పుడు కూడా అదే హామీతో వస్తున్నామని చెప్పారు. రైతులకు ఏడాది రూ.20 వేల ఆర్థికసాయం, మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఆర్థికసాయం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం వల్ల ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతినకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.

అన్న క్యాంటీన్లతో పాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లు కూడా ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చుతామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం నుంచి 24 శాతానికి రిజర్వేషన్లు తగ్గించిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఆ రిజర్వేషన్లను మళ్లీ 34 శాతానికి పునరుద్ధరిస్తామని వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లకుండా వారికే అందించేలా చూస్తామని చెప్పారు. వశిష్ట వారధి నిర్మించకుండా ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని స్థానిక ఎమ్మెల్యేకు చెప్పండి అని జనసేనాని పిలుపునిచ్చారు. స్థానిక మహిళలు క్రొయేషియా లేసులు తయారు చేసేవారని, ఇంట్లో అల్లికలు చేసేవారని, ఒకప్పుడు వేలలో ఉండే వారు ఇప్పుడు ప్రోత్సాహం లేక వందల్లో ఉన్నారని పవన్ విచారం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వంలోకి వచ్చాక వారికి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి మహిళా సాధికారతకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఎండల ఎఫెక్ట్.. వార్తలు చదువుతూ సొమ్మసిల్లిన దూరదర్శన్ యాంకర్..!

దేశంలో ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 నుంచి 46 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. దాంతో జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటేనే భయంతో వణికిపోతున్నారు. ఈ క్రమంలోనే దూరదర్శన్ ఛానెల్‌కు చెందిన మహిళా యాంకర్ ఎండ వేడికి తాళలేక సొమ్మసిల్లి పడిపోయింది. వార్తలు చదువుతూనే కుర్చీలో వెనక్కి వాలిపోయింది. దూరదర్శన్ కోల్‌కతా బ్రాంచిలో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. దూరదర్శన్ కోల్‌కతా బ్రాంచిలో లోపముద్ర అనే యాంకర్ వాతావరణ వార్తలు చదువుతోంది. వార్తలు చదువుతూనే ఆమె కళ్లు మూసుకుంటూ కుర్చీలో వెనక్కి వాలిపోయింది. ఇది గమనించిన స్టూడియో సిబ్బంది వెంటనే ఆమె ముఖంపై నీళ్లు చల్లి సపర్యలు చేశారు. దాంతో ఆమె కళ్లు తెరిచింది. ఎండలు బాగా మండిపోతున్నాయని, స్టూడియోలో కూలింగ్ సిస్టమ్ ఉన్నప్పటికీ వేడిగా ఉందని యాంకర్ లోపముద్ర చెప్పారు. ఒక్కసారిగా తనకు కళ్లుమూత పడ్డాయని, కళ్లు మసకబారుతూ టెలి ప్రాంప్టర్ కనిపించకుండా పోయిందని తెలిపారు. డీ హైడ్రేషన్ కారణంగా బీపీ లెవల్స్ పడిపోవడమే అందుకు కారణమై ఉంటుందని ఆమె పేర్కొన్నారు. తన 21 ఏళ్ల కెరీర్‌లో 15 నిమిషాలు, 30 నిమిషాల నిడివిగల బులెటిన్‌లు ఎన్నో చదవానని, ఎప్పుడూ ఇలా జరగలేదని అన్నారు. బులెటిన్ మధ్యలో ఏనాడు నేను నీళ్లు తాగలేదని, స్టూడియోలో వార్తలు చదివేటప్పుడు పక్కన నీళ్ల బాటిల్ పెట్టుకునే అలవాటు కూడా నాకు లేదని ఆమె చెప్పారు. విపరీతమైన ఎండలు కారణంగానే సొమ్మసిల్లి పడిపోయానని తెలిపారు.

వరకట్నం తీసుకోలేదని అఫిడవిట్ ఇవ్వాలి..! ఉద్యోగులకు ప్రభుత్వం ఆదేశాలు..!

నిత్యం ఎక్కడో ఒకచోట వరకట్నం వేధింపులు చూస్తునే ఉన్నాం. ఎందరో అబలలు వరకట్న వేధింపులకు బలవుతూనే ఉన్నారు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రభుత్వ స్థాయి నుంచే వరకట్నం నియంత్రణకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ సర్వీసుల్లో పని చేసే అధికారులు, ఉద్యోగులు ఇకపై వివాహాలు చేసుకునే సమయంలో వరకట్నం తీసుకోలేరు. తమ వివాహ సమయంలో ఎలాంటి వరకట్నం తీసుకోలేదని నియామక అధికారికి అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. వివాహం జరిగిన తేదీ, సమయ తదితర వివరాలను పేర్కొంటూ అఫిడవిట్ సమర్పించాల్సిందే. అయితే, ఉపాధ్యాయ సంఘాలు అఫిడవిట్ ఇవ్వడాన్ని స్వాగతించాయి. తాము కట్నం తీసుకోబోమని విద్యార్థులతో పాటు ఇతరులను సైతం చైతన్యపరుస్తామని సంఘాలు పేర్కొంటున్నాయి. ఉత్తరప్రదేశ్ వరకట్న నిషేధ నియమాలు-2004 కఠినంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల నుంచి అఫిడవిట్ తీసుకోవాలని మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్ సందీప్ కౌర్ అన్నిశాఖ అధిపతులకు సూచనలు చేశారు. ఇందు కోసం నిర్ణీత ఫార్మాట్‌లో అఫిడవిట్‌ను నింపాల్సి ఉంలుంది. అందులో పెళ్లి సమయంలో, ఆ తర్వాత కట్నం తీసుకోలేదని పేర్కొనాల్సి ఉంటుంది.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను ప్రతి ఉపాధ్యాయుడు పాటిస్తారని.. విద్యార్థులతో పాటు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. ఎడ్యుకేషనల్ ఫెడరేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ జ్యోతిప్రకాశ్ మాట్లాడుతూ.. వరకట్నం సమాజానికి శాపంగా పరిణమించిందని.. ఎంతో మంది అమాయక యువతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలకు చదువు నేర్పించాలని ఉపాధ్యాయ నేతలు సూచిస్తున్నారు. వాస్తవానికి 1999లో వరకట్న నిషేధ నియమాలను యూపీ ప్రభుత్వం రూపొందించింది. ఆ తర్వాత మార్చి 31, 2004న నియమాలను సవరిస్తూ నిర్ణయం తీసుకున్నది. ప్రత్యేకంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన నియామకం సమయంలో వివాహం జరిగిన సమయంలో ఎలాంటి కట్నం తీసుకోలేదని పేర్కొంటూ అపాయింట్‌మెంట్ అథారిటీకి అఫిడవిట్ అందించాలని రూల్-5లో స్పష్టం చేసింది. గతంలోనూ అఫిడవిట్ కోరిన సందర్భాలున్నాయి. తాజాగా ప్రభుత్వం మరోసారి ఉద్యోగుల నుంచి అఫిడవిట్ కోరింది.

నేను చాలా సింపుల్!

పరిచయం అక్కర్లేని బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె. పెండ్లి తర్వాత కూడా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఈ భామ, త్వరలో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్న సంగతి తెలిసిందే.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న కల్కి 2898 ఏడీ సినిమాలో ఓ కీలకపాత్రలో కనిపించబోతున్నది. తన ఇష్టాయిష్టాల గురించి ఇటీవల కొన్ని సంగతుల్ని పంచుకుంది.అమ్మానాన్నలు నన్నూ, చెల్లినీ మొదటినుంచీ నిరాడంబరంగానే పెంచారు. నేను కూడా ఎన్ని సినిమాలు చేసినా నటనను కేవలం వృత్తిగానే భావిస్తా. ఇంట్లో సాధారణ దీపికలానే ఉండేందుకు ప్రయత్నిస్తా. ఇప్పటికీ నేనస్సలు మారలేదనీ, సినిమాల్లోకి రాకముందు ఎలా ఉన్నానో ఇప్పుడూ అలానే ఉన్నాననీ మా బంధువులు అంటుంటారు. వాళ్లు కూడా నన్ను సెలబ్రిటీలా చూడరు. రణ్‌వీర్‌కూడా సింపుల్‌గా ఉండేందుకే ఇష్టపడతాడు. మాకు పుట్టబోయే పిల్లల్ని కూడా అలాగే పెంచాలనుకుంటున్నాం.ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోజులు ఇంకా గుర్తున్నాయి. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా బోలెడు సవాళ్లుండేవి. నా రోజువారీ పనులు, వంట, ప్రయాణ ఏర్పాట్లు, దుస్తులు ఇలా అన్నీ చూసుకుంటూ షూటింగ్‌లకు వెళ్లేదాన్ని. ఒక్కోసారి ఏ రాత్రికో షూటింగ్ పూర్తయితే క్యాబ్‌లో ఇంటికి ఒంటరిగానే వచ్చేదాన్ని. ఆ అలసటతో క్యాబ్‌లోనే నిద్రపోయిన సందర్భాలూ ఉన్నాయి. నేను ఇంటికి చేరే వరకూ అమ్మ కంగారుపడుతుండేది. అయినా ఏ ఒక్క రోజూ నా పనుల్ని భారమనుకోకుండా ఇష్టంగానే చేసుకునేదాన్ని. ఆ రోజుల్ని తలుచుకుంటే నాపై ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుంది. రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీళ్లు తాగుతా. కాసేపు ఒంటరిగా గడుపుతా, ధ్యానం చేస్తా. అప్పుడే నాకు ఒత్తిడిని తట్టుకునే శక్తి వస్తుందని నమ్ముతా. ఏ మాత్రం ఖాళీ దొరికినా విశ్రాంతి తీసుకుంటా. ఇంటి పనులు చేసేందుకు ఇష్టపడతా. కుటుంబ సభ్యులతో, మరీ ముఖ్యమైన వారితో తప్ప ఇతరులతో ఎక్కువగా మాట్లాడను. ఇతర పనుల కారణంగా నాకు, రణ్‌వీర్‌కు అస్సలు తీరిక దొరకదు. అందుకే ఇద్దరం ఇంట్లో ఉన్నప్పుడు సరదాగా కబుర్లు చెప్పుకొంటూనే మాకు నచ్చిన పాటలు పెట్టుకుని డ్యాన్స్ చేస్తాం. నాకు, చెల్లికి చిన్నప్పటి నుంచీ లియోనార్డో డికాప్రియో అంటే క్రష్. ఆ ఇష్టంతోనే ఆయన పోస్టర్లను గోడకు అతికించుకునేవాళ్లం. టాలీవుడ్‌లో మహేశ్‌బాబు అంటే ఇష్టం. చిన్నప్పుడు చాలా అల్లరి చేసేదాన్ని. అప్పుడు చేసిన అల్లరి పనులు తలుచుకుంటే ఇప్పటికీ నవ్వొస్తుంది.

'గిల్లి' రీ రిలీజ్‌తో బాక్సాఫీస్ రికార్డులను

బద్దలు కొట్టిన విజయ్

సూపర్ స్టార్ దళపతి విజయ్, త్రిష కృష్ణన్ ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం 'గిల్లి' టాలీవుడ్ ఆల్ టైం బ్లాక్ బస్టర్‌గా నిలిచిన మహేష్ బాబు 'ఒక్కడు'సినిమాకు రీమేక్‌గా తమిళంలో ఈ సినిమా వచ్చింది. 2004 ఏప్రిల్17న విడుదలైన ఈ చిత్రం తమిళనాడులో బ్లాక్ బస్టర్‌గా నిలువడమే కాకుండా విజయ్ ఆల్ టైం బ్లాక్ బస్టర్ చిత్రాలలో ఒక్కటిగా ఈ సినిమా చోటు సంపాదించుకుంది. అయితే ఈ సినిమా విడుదలై 20 ఏండ్లు పూర్తయిన సందర్భంగా విజయ్ అభిమానులు రీ రిలీజ్ ప్లాన్ చేయలని కోరగా.. చిత్రయూనిట్ స్పందించి ఏప్రిల్ 20న తమిళనాడుతో పాటు.. ఓవర్సీస్‌లోనూ భారీ ఎత్తున రీ రిలీజ్ చేశారు.అయితే దాదాపు 800 థియేటర్లలో ఈ మూవీని మళ్లీ విడుదల చేయగా.. నిన్న ఒక్కరోజే రూ.10 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది ఈ చిత్రం. దీంతో తమిళనాడులో విజయ్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. రీ రిలీజ్ సినిమాతోనే ఈ రేంజ్‌లో వచ్చాయి అంటే విజయ్ నటిస్తున్న తాజా చిత్రం గోట్ (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)కు ఏ రేంజ్‌లో కలెక్షన్లు వస్తాయో అని ఫ్యాన్స్ తెగ చర్చించుకుంటున్నారు.ఇక గోట్ సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాకు వెంకట్ ప్రభుదర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇక రీసెంట్‌గా సినిమా తేదీని కూడా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను సెప్టెంబర్ సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు.

పృథ్వీరాజ్ సుకుమారన్ రికార్డు కలెక్షన్లు..

గ్లోబల్ బాక్సాఫీస్ వసూళ్లు ఇవే..!



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అతికొద్దిమంది మల్టీటాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ఈ స్టార్ హీరో లీడ్ రోల్‌లో నటించిన చిత్రం . వాస్తవ సంఘటనల ఆధారంగా బెన్యమిన్ రాసిన నవల స్ఫూర్తితో తెరకెక్కిన ఈ మూవీ మలయాళంలో ట్రైటిల్‌తో విడుదల కాగా.. తెలుగులో ఆడు జీవితంగా రిలీజైంది. బ్లెస్సీ కథనందిస్తూ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జిమ్మీ జీన్- లూయిస్, అమలాపాల్, రిక్ అబీ, ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. మార్చి 28న సర్వైవల్ డ్రామా నేపథ్యంలో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రానికి ఫస్ట్ డే నుంచి సూపర్ రెస్పాన్స్ తెచ్చుకోవడంతోపాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంటుంది. నజీమ్ మహ్మద్ పాత్రకు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రాణం పోసిన తీరుకు ప్రేక్షకులలోకం సెల్యూట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా అత్యంత వేగంగా వరల్డ్ వైడ్‌గా రూ.50 కోట్లు సాధించిన మలయాళ సినిమాగా అరుదైన ఫీట్‌ను నమోదు చేసి వార్తల్లో నిలిచింది. తాజాగా వరల్డ్ వైడ్ కలెక్షన్లకు సంబంధించిన వార్త సినిమాను జనాలు ఏ స్థాయిలో ఆదరిస్తున్నారో మరోసారి తెలియజేస్తుంది. ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద 25 రోజుల్లో రూ.150 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. తాజా వసూళ్లతో మంజుమ్మెల్ బాయ్స్, 2018 తర్వాత అత్యధిక వసూళ్లు సాధించిన మూడో చిత్రంగా నిలిచింది. ఈ చిత్రాన్ని విజువల్ రొమాన్స్ ఇమేజ్ మేకర్స్, జెట్ మీడియా ప్రొడక్షన్, అట్ల గ్లోబల్ మీడియా సంయుక్తంగా తెరకెక్కించాయి.

తారక్ ఫ్యాన్స్‌కు క్రేజీ న్యూస్..

'దేవర'లో స్టార్ హీరోయిన్ ఐటమ్ సాంగ్.?

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దేవర. కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ రూమర్ బయటకు వచ్చింది.ఈ మూవీలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ పూజ హెగ్డే స్పెషల్ సాంగ్‌లో మెరవబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ విషయంపై పూజను చిత్రయూనిట్ సంప్రదించగా.. పూజ ఓకే చేసినట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పూజ హెగ్డే ఇంతకుముందు రామ్ చరణ్‌తో రంగస్థలం సినిమాలో జిగేలు రాణి అంటూ ఐటెం సాంగ్‌తో మెరిసింది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె నిర్మిస్తున్నారు.

కమల్‌హాసన్ అభిమానులకు

డబుల్ బొనాంజా.. !

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వయస్సుతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ.. ఏ మాత్రం తగ్గేదేలే అనే ఫార్ములాను పర్‌ఫెక్ట్‌గా అప్లై చేస్తున్న వారి జాబితాలో ముందు వరుసలో ఉంటాడు ఉలగనాయగన్ కమల్‌హాసన్.ఈ విలక్షణ నటుడు ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. కమల్ హాసన్ ఖాతాలో ఇండియన్ 2 , థగ్ లైఫ్ సినిమాలున్నాయి. మరోవైపు ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న కల్కి 2898 ఏడీ లో కీ రోల్ కూడా చేస్తున్నాడు కమల్ హాసన్. ఇదిలా ఉంటే కమల్ హాసన్ అభిమానులను ఖుషీ చేసే వార్త ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఇండియన్ 2 జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు ఇప్పటికే వార్తలు తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు కమల్ హాసన్ కీ రోల్ చేస్తున్న కల్కి 2898 ఏడీ కూడా ఇదే నెలలో రాబోతున్నట్లు తెలుస్తోంది. తాజా టాక్ ప్రకారం ఈ మూవీ జూన్ 20న థియేటర్లలో సందడి చేయనుంది. ఒకవేళ ఇదే నిజమైతే జూన్‌లో ఉలగనాయగన్ అభిమానులకు డబుల్ ఫీస్ట్ పక్కా అయిపోయినట్టేనన్నమాట. మరి ఇక మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే తరువాయి. ఇండియన్ 2లో కాజల్ అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ సింహా, సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, సముద్రఖని ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్ పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కమల్ హాసన్ సీక్వెల్‌తోపాటే ఇండియన్ 3 షూటింగ్ కూడా పూర్తి చేశామని చెప్పి అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. ప్రస్తుతం ఇండియన్ 2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయని, ఈ పనులు పూర్తయిన వెంటనే ఇండియన్ 3 పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుపెట్టనున్నట్లు కూడా కమల్ హాసన్ చెప్పాడు.

రవితేజ టైగర్ నాగేశ్వర రావు

టీంలో నయా జోష్..



టాలీవుడ్ యాక్టర్ రవితేజ ట్రైటిల్ రోల్‌లో నటించిన చిత్రం టైగర్ నాగేశ్వర రావు డెబ్యూ డైరెక్టర్ వంశీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2023 అక్టోబర్ 20న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. ఆ తర్వాత డిజిటల్ ప్లాట్‌ఫాంలోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే థియేటర్లలో అంతగా స్పందన రాబట్టుకోని ఈ సినిమా ఇప్పుడు సూపర్ ఫీట్‌ను నమోదు చేసింది. టైగర్ నాగేశ్వర రావు హిందీ వెర్షన్ కొన్ని నెలల క్రితం యూట్యూబ్‌లో విడుదలవగా.. 100 మిలియన్ల వ్యూస్‌ను దాటిపోవడమే కాకుండా 1 మిలియన్ లైక్స్ వచ్చాయి. నార్తిండియా మూవీ లవర్స్ చూపిస్తున్న ఆదరణ, ప్రేమాభిమానాల పట్ల రవితేజ టీం సంతోషంగా ఉంది. థియేటర్లలో స్పందనతో నిరాశలో మునిగిపోయిన మాస్ మహారాజా టీంకు ఇది నిజంగా గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.1970స్ కాలంలో స్టూవర్ట్‌పురంలో పాపులర్ దొంగగా పాపులర్ అయిన టైగర్ నాగేశ్వర్ రావు జీవిత కథ నేపథ్యంలో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ కృతిసనన్ సోదరి నుపుర్ సనన్ హీరోయిన్‌గా మెరిసింది. నుపుర్ సనన్ ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వగా.. సారా పాత్రలో నటించింది. ఈ మూవీలో గాయత్రి భరద్వాజ్ మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా. రేణూదేశాయ్ హేమలత లవణం పాత్రలో నటించింది. బాలీవుడ్ దర్శకనిర్మాత, నటుడు అనుపమ్ ఖేర్, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించిన ఈ చిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ నిర్మించారు.రవితేజ ప్రస్తుతం హరీష్ శంకర్ డైరెక్షన్‌లో మిస్టర్ బచ్చన్ సినిమాలో నటిస్తున్నాడు. భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.

గెట్ రెడీ.. డబుల్ ఇస్మార్ట్ సెట్స్‌లో

రామ్, పూరీ జగన్నాథ్..!

టాలీవుడ్ మోస్ట్ ఎవెయిటెడ్ కాంబోల్లో టాప్‌లో ఉంటుంది ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్. ఈ ఇద్దరి కలయిలకలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ బాక్సాఫీస్‌ను ఏ రేంజ్‌లో రఫ్ఫాడించిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ సీక్వెల్ ప్రాజెక్ట్‌కు మించిపోయే వినోదాన్ని అందించేందుకు ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్ కూడా వస్తుందని తెలిసిందే. అప్‌డేట్స్ కోసం చూస్తున్న అభిమానుల కోసం చాలా రోజుల తర్వాత స్టిల్ రూపంలో డబుల్ ఇస్మార్ట్ వార్త బయటకు వచ్చింది. రామ్, పూరీ సెట్స్‌లో సరదాగా చిట్ చాట్ చేస్తున్న స్టిల్‌ను మేకర్స్ షేర్ చేశారు. డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు రెడీగా ఉండుండి.. అంటూ ఈ స్టిల్‌తో రెడీగా ఉండండి అంటూ పూరీ చెప్పకనే చెబుతున్నాడంటున్నారు సినీ జనాలు. ముంబైలో డబుల్ ఇస్మార్ట్ క్లైమాక్స్ ఫైట్ సీన్ ప్లాన్ చేశాడని.. ఈ సీన్ కోసం ఏకంగా రూ.7 కోట్లు పెడుతున్నాడని ఇప్పటికే ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త వైరల్ అవుతోంది.ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మణిశర్మ సీక్వెల్‌కు అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా జూన్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అంటూ శక్తిమంతమైన త్రిశూలం.. బ్యాక్ డ్రాప్‌లో మంటలు కనిపిస్తున్న స్టిల్‌ను మేకర్స్ లాంఛ్ చేయగా.. సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది. ఈ మూవీ నుంచి రామ్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని గన్స్ మధ్య స్టైలిష్‌గా ఉన్న డబుల్ ఇస్మార్ట్ లుక్‌కు ఇంప్రెస్ అవుతున్నారు ఫ్యాన్స్.

జోరుగా అక్రమ షెడ్లు
మామూళ్లలో అధికారులు

- అవినీతికి నిలయంగా కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం
- అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఏసీపి పై చర్యలు ఏవి.?
- మామూళ్లు తీసుకున్నామా.. అక్రమాలను ప్రోత్సహించామా.. ఇదే డ్యూటీనా
- చర్యలు తీసుకోవడంలో ఉన్నంత అధికారులు పూర్తిగా విఫలం
- జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషన్ నిర్లక్ష్యమే అవినీతికి మూలమా.?

కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్పేట్ హెచ్.పీ కాలనీ డివిజన్ పరిధిలో యదేచ్ఛగా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అయిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలో ఏ నిర్మాణం చూసిన అక్రమమే తప్ప సక్రమం లేకుండా పోయింది పత్రికలో కథనాలు వచ్చిన ఏసీపి గిరిరాజ్ స్పందించకపోవడం లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి అధికార పార్టీకి చెందిన అధికారుల అండదండలు ఉండడంతోనే పనులు కానిచ్చేస్తున్నారు. దీంతో జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని చాలా సందర్భాల్లో కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపిన పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. సాక్షాత్ అధికారుల కనుసైగాల్లో నిర్మాణాలు జరుగుతుండడంతో ఇక ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కాని పరిస్థితిలో స్థానికులు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళుతున్నారు హెచ్ బి కాలనీ నుండి ఎన్ ఎస్ సి కి వెళ్లే రహదారిలో శ్రీ మారుతి వైన్స్ మార్ట్ షాపు కోసం అక్రమంగా ఓ భారీ షెడ్ను ఏర్పాటు చేశారు దీనిపై స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఎసిపి గిరిరాజు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయినప్పటికీ జిహెచ్ఎంసి నిబంధనలను ఆచరించడంలో కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మామూళ్లకు అలవాటు పడి వాటిని పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు చేస్తే అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప అక్రమ షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోకపోగా అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు చెబుతున్నారు. భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలపై అధికారులను వివరణ కోరగా సర్కిల్ పరిధిలోని అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయా ఆ విషయం ఇంకా మా దృష్టికి రాలేదంటూ తెలియని స్థితిలో టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలపై అక్రమ షెడ్లపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం

- ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

గోదావరిఖని(ప్రశ్న న్యూస్): ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఎన్టీయూసీ మహా సభ మరియు పెద్దపల్లి పార్లమెంట్ సన్నాహక సభ సింగరేణి వ్యాప్తంగా వచ్చిన కార్మికులతో కికిరిసి పోయింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి మరియు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ శ్రీధర్ బాబు గారు , రామగుండం నియోజక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి , బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ , మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ , నగర మేయర్ భంగి అనిల్ కుమార్ గార్లు మాట్లాడుతూఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కోల్ బెల్ట్ వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల్లో కార్మిక లోకం బి.ఆర్.ఎస్ కి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ కి భారీ మెజారిటీ తో గెలిపించారని అదే విధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని అదే విధంగా స్థానికంగా ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కాక ఆశయాలతో వస్తున్నారని వారిని ఆదరించాలని కోరారు . అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేకత చట్టాలను రద్దు చేయాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ గారు ప్రధాని కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే సింగరేణి కి కొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం కృషి చేశామని . అనేక రోజులుగా పెండింగ్ లో ఉన్న 35 -40 వయోపరిమితి సమస్య పరిష్కరించామని , రామగుండం లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కోసం కృషి చేశామని , అదే విధంగా కార్మికులు చెల్లించే పి ఈ ఆర్ కె ఎస్ మీద ఐటీ యాజమాన్యమే భరించెల కృషి చేస్తామని. కాంట్రాక్ట్ కార్మికుల పై పవర్ వేతనాల అమలు , రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుదల కోసం కృషి వంటి అనేక కార్యక్రమాలు చేస్తామని. కార్మికుల కోసం నిరంతరం పోరాడే యూనియన్ కేవలం ఐఎన్టియుసి అని ఘంటాపథంగా చెప్పారు.ఈ కార్యక్రమానికి సెంట్రల్ నాయకులు , బ్రాంచ్ నాయకులు , అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వినోద్ కుమార్ గళం.. కరీంనగర్‌కు బలం : కేటీఆర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్): బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వినోద్ కుమార్ గళం కరీంనగర్‌కు బలమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో ఆయన ఒక పోస్టు పెట్టారు. బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన వినోద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో వినోద్‌కుమార్ చురుకైన పాత్ర పోషించారని కేటీఆర్ కొనియాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ వినోద్ కుమార్.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001లో ఏర్పాటైన టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరని పేర్కొన్నారు. 2004లో ఎంపీగా గెలిచిన తర్వాత పార్లమెంట్‌లో 32 పార్టీలు తెలంగాణకు అనుకూలంగా లేఖలు ఇవ్వడంలో వినోద్ కుమార్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.

ఓలా సర్వీస్ సెంటర్లుతో
కస్టమర్ల అవస్థలు

- తూతూ మంత్రంగా వాహనాల సర్వీస్
- వినియోగదారుల సమస్యలు పట్టించుకోని కంపెనీ యజమాన్యం
- ఎందుకు కొన్నామా అంటూ వినియోగదారుల ఆవేదన
- సర్వీస్ మేనేజర్ల నిర్లక్ష్యంతో కస్టమర్లకు పెరిగిన తిప్పలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎంతో దూరదృష్టి తో, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలతో, ఓలా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను రెండు సంవత్సరాల క్రితం భారతీయ మార్కెట్లోకి ఆన్లైన్లో ప్రవేశపెట్టి అమ్మకాల్లో గొప్ప ఘనత, పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న ఓలా కంపెనీ. సిఇఒ భవిష్ అగర్వాల్ వాహనాల సర్వీస్, వాహనాల విడిభాగాలు విషయంలో మాత్రం అంత గా దృష్టి సారిస్చినట్టు గా లేరు, సర్వీస్ విషయంలో మాత్రం ఓలా ద్విచక్ర వాహన వినియోగ దారులకు సర్వీస్ సెంటర్లలో వినియోగదారులకు చుక్కలు కనబడుతున్నాయి అంటున్నారు. సర్వీస్ విభాగంలో ఉండే మేనేజర్లు, పనిలో నైపుణ్యత లేని మెకానిక్ లతో పని కొనసాగిస్తూ ఏదైనా సర్వీస్ విషయంలో ఒకసారి వచ్చిన వాహనాన్ని పూర్తిగా మరమ్మత్తులు చేయకుండా ఏదో పని కానిచ్చేసినట్టుగా చేసి పంపిస్తున్నారని వినియోగ దారులు ఆరోపిస్తున్నారు. మర మ్మత్తుల లో నాణ్యత లోపం వల్ల తిరిగి అదే వెహికల్ మళ్ళీ రెండో రోజు మూడో రోజు మళ్ళీ సర్వీస్కు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వినియోగదా రుడు మళ్లీ తీసుకెళ్తే రేపు తీసుకురండి లేదా వెహికల్ పెట్టి వెళ్ళండి రెండు రోజుల తర్వాత రండి అనే సమాధానాలు ఎదురవుతున్న సంఘటనలు అనేకం. ఇదేంటని సర్వీస్ సెంటర్ లో ఉన్న మేనేజర్ల ను విచారించగా వాళ్లు మాకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తారని లేదా మాకు వెహికల్స్ ఎక్కువగా ఉన్నాయి మేము చేయలేము తర్వాత రండి అంటూ కస్టమర్లతో దురుసుగా మాట్లాడవలసిన పద్ధతి, వ్యవహార శైలి, రీతి కూడా లేని సర్వీస్ మేనేజర్లు కొన్ని సర్వీస్ సెంటర్లలో వినియోగదరులకు ఎదురవుతున్నాయి.అంతేకాకుండా గ్యారెంటీ, వారంటీ ఉన్నా కూడా లేదని చెప్పి బుకాయించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, కొంతమంది వినియో గదారులు ఆరోపిసు ్తన్నారు. వినియోగదారులందరికీ గ్యారంటీ వారంటి విషయం తెలిసి తెలియక కూడా ఏమి చేయలేని పరిస్థితిలో డబ్బు చెల్లించాల్సి దుస్థితి ఏర్పడుతుంది.ముందుగా కంపెనీ షరతులు ప్రకారం వాహనం కు మూడు సంవత్స రాలు లేదా 30 వేల కిలోమీటర్లు, అని శరతులతో కూడిన గ్యారెంటీ ఇచ్చారని డోర్ స్టెప్ రిపేర్, సర్వీస్, అలాగే వాహనంపై వెళ్తున్నప్పుడు మార్గమధ్యలో వాహనం అను కోకుండా చెడిపోయిన ఆగిపోయిన అదే ప్రదేశం నుండి వాళ్ళ సర్వీస్ సెంటర్ వరకి ఫ్రీగా తీసుకెళ్లే బాధ్యత మాదే అంటూ ప్రకటనలు జారీ చేసి మరి వాహనాల వినియోగదారులను పెంచుకు న్నారు. కంపెనీ ఉత్పత్తి చేసిన మొదటి బ్యాచ్ వాహనాలకు కొన్న వారికి మాత్రమే ఒకటి రెండుసార్లు ఫ్రీగా తీసుకెళ్లారు తర్వాత వారికి కూడా సరైన సర్వీస్ ఇవ్వడం లేదంటూ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెహికల్ రోడ్డుపై పాడైతే ఆన్లైన్లో ఓలా యాప్ లో మెసేజ్ చేయాలి అప్ లో మెసేజ్ ద్వారా సంప్రదించాలి అందులో సర్వీస్ సెంటర్ యొక్క స్లాట్ బుకింగ్ డేట్ చూపిస్తుంది అంటే ఆ డేట్ లో వెహికల్ నీ వినియోగదారుడు తీసుకెళ్లాలని అర్థం తర్వాత కొన్ని ఆప్షనల్లో (డిఫాల్ట్ మెసేజ్) దగ్గర్లో ఉన్న మా యొక్క సర్వీస్ సెంటర్ రిప్రెసెంటేటివ్ మిమ్మల్ని సంప్రదిస్తారు అని మెసేజ్ వస్తుంది, లేదా తర్వాత వారి అభ్యర్థి సంప్రదించి ఓలా కేర్ లేదా కేర్ ప్లస్ స్కీమ్ డబ్బులు చెల్లించి స్కీం తీసుకున్న వారికి మాత్రమే టోయింగ్ ఫ్రీ వెహికల్ ఇప్పుడు పంపిస్తాము, లేదంటే మీరు వెహికల్ టోయింగ్ చార్జెస్ చెల్లించాల్సి ఉంటుందని లేదా మీ వెహికల్ సర్వీస్ సెంటర్ వరకు తీసుకురావాల్సిన బాధ్యత మీదే అంటూ ఓల రిప్రెసెంటేటివ్స్ తెలియపరుస్తున్నారంటున్నారు. ఏదో వ్యయ ప్రయాసల కోర్చి, ఇబ్బంది పడి వెహికల్ సర్వీస్ సెంటర్ వరకు తీసుకెళ్తే వెహికల్ ను అక్కడ వుంచుకొని మరమ్మత్తులు చేసిన తర్వాత ఫోన్ చేస్తామని చెప్తారు రిపేర్ అయిన తర్వాత వెహికల్ ని తీసుకొని వెళ్ళిపోతే మరమ్మత్తులు సరిగ్గా చేయక మళ్లీ రెండు రోజులకి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంధని మేజర్ పనులు అయితే పర్వాలేదు కానీ చిన్న చిన్న పనులకు నిమిత్తం వెహికల్ వాళ్ళ దగ్గర పదిలేసి వినియోగదారులు తిరిగి వెళ్ళి సమయంలో ఆటోలో బస్సులో అవస్థలు పడుతూ వెళ్ళవలసిన పరిస్థితులు నెలకొన్నాయి.

చిన్న పని నిమిత్తం 15 నిమిషాలు 20 నిమిషాల పనికైనా వారంటీ వర్తించకపోతే డబ్బులు చెల్లిస్తాం అన్నా కూడా మేము ఇవాళ చేయము నాకు స్లాట్లు ఖాళీగా లేవు అని తిప్పి తిరిగి పంపుతున్న సర్వీస్ మేనేజర్లు. వినియో గదారుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న ఉద్యోగులు. ఈలాంటి విషయాలపై కంపెనీ యాజ మాన్యం బాధ్యతగల ఉద్యోగులు వినియోగదారుల ఇబ్బందుల విషయాలపై దృష్టి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులు పేర్కొంటున్నారు.

ఇప్పుడు గుర్తొచ్చామా.?

బస్సు యాత్రలో కేసీఆర్‌కు ఎదురయ్యే తొలి ప్రశ్న ఇదే.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అలియాస్ తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణలో బస్సు యాత్ర ప్రారంభించబోతున్నారు. ఇది పూర్తిగా ఎన్నికల యాత్ర. కానీ దానిని చెప్పుకునే ధైర్యం కేసీఆర్‌కు గానీ, ఆ పార్టీకి గానీ లేదు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు కష్టాలు పడుతున్నారని, వారికి అండగా నిలిచేందుకు, వారి తరఫున పోరాడేందుకు వస్తున్నామని చెబుతోంది. అయితే ఈ యాత్రలో కేసీఆర్ ప్రజల నుంచి ఎదుర్కొనే తొలి ప్రశ్న ఇప్పుడు గుర్తొచ్చామా?

గతంలో ఎన్నో వైపరీత్యాలు..

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక వైపరీత్యాలు వచ్చాయి. రైతులు, సామాన్య ప్రజలు ఇబ్బంది పడ్డారు. కానీ ఏనాడు ఆ సమయంలో కేసీఆర్ బాధితుల వద్దకు వెళ్లలేదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌస్‌లో కూర్చుని సమీక్షలు చేయడం, ప్రకటనలు విడుదల చేయడం, హెలికాప్టర్లు ఎక్కి ఏరియల్ సర్వే చేయడం మినహా బాధితులతో మాట్లాడిన సందర్భం లేద. గతేడాది గోదావరికి వరదలు వచ్చి భద్రాచలం జిల్లాలోని అనేక గ్రామాలు మునిగిపోయాయి. బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం ప్రకటించారు. దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని తెలిపారు. కానీ రూపాయి కూడా ఇవ్వలేదు.

ప్రగతిభవన్ దాటని పాలకుడు..

అప్పట్లో ప్రజలు ఎన్ని కష్టాలు పడినా ఎన్ని పోరాటాలు చేసినా వాటిని పట్టించుకోలేదు నాటి పాలకుడు కేసీఆర్. ప్రగతి భవన్ గడప దాటలేదు. ప్రజా ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేశాడు. పోలీసులను ప్రయోగించాడు. ప్రజల బాగోగులు కేసీఆర్‌కు అధికారంలో ఉన్నప్పుడు గుర్తు రాలేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా కేసీఆర్ ఏనాడూ ముందు ఉండి నడిపించలేదు. నాటి టీఆర్ఎస్‌కు ఊపొచ్చిన తర్వాత ఆయన పిలుపులు ఇవ్వడం మొదలు పెట్టారు. స్వయంగా ముందు ఉండి చేసిన పోరాటం ఒక్కటీ లేదు. అదే ప్రజలు అధికారం నుంచి గద్దె దించాక, ప్రతిపక్షానికి పరిమితం చేశాక ఇప్పుడు ప్రజలు గుర్తొచ్చారు.

ఒక్క ఓటమితో ఎంత మార్పు..

ఒక్కసారి ఓటమి కేసీఆర్‌ను నేలకు దించింది. అహంకారాన్ని అంతం చేసింది. ప్రజలు గుర్తొచ్చేలా చేశారు. అధికారంలో ఉన్నపుపడు సీఎం ప్రజలను కలవడం లేదనే ప్రశ్నలకు కూడా మంత్రులే సమాధానం ఇచ్చారు. అంతా బాగున్నప్పుడు సీఎం ప్రజలను కలవాల్సిన పనిలేదు కదా అని వెసకేసుకొచ్చారు. ఇదిలా ఉంటే, మంత్రులు, ఎమ్మెల్యేలకు కూడా నాడు ప్రగతి భవన్ గేట్లు తెరుచుకోలేదు. విపత్తు సమయంలో కేటీఆర్, హరీశ్‌రావులు మాత్రమే బయటకు వచ్చేవారు. కానీ ఒక్క ఓటమి కేసీఆర్‌ను జనంలోకి వచ్చేలా చేసింది. అయితే ఆయన చేపట్టే బస్సు యాత్రలో ఆయన కచ్చితంగా ప్రజల నుంచి వచ్చే ప్రశ్నకు సమాధానం చెప్పాలి.

భయంగానే బస్సు యాత్ర..

మరోవైపు కేసీఆర్ బస్సు యాత్రను భయంగానే మొదలు పెడుతున్నారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి. మరోవైపు పార్టీని వీడుతున్న నేతలు. ఈ పరిస్థితిలో లోక్‌సభ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోతే పార్టీ పరిస్థితి మరింత దిగజారుతుంది.

పార్టీని కాపాడుకునేందుకే కేసీఆర్ యాత్ర మొదలు పెడుతున్నారు.

దానికి ప్రజల కష్టాలను కారణంగా చూపుతున్నారు. అయితే ఈ యాత్ర ద్వారా బీఆర్ఎస్‌కు ఊపు రాకపోతే మాత్రం గులాబీ పార్టీ ఉనికే ప్రశ్నార్థకమవుతుంది. కేసీఆర్ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అవుతుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588